



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 73 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 22 నవంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## మహారాష్ట్రలో బీజేపీ కూటమి షాక్!



**ముంబై :** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని సర్వే సంస్థల కన్నా ఆలస్యంగా.. గురువారం సాయంత్రం యాక్సెస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్స్ విడుదల చేసింది. మహారాష్ట్రంలో మహాయుతి భారీ ఆధిక్యంతో మరోసారి అధికారాన్ని అందుకోబోతోందని వెల్లడించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమికి 288 స్థానాల్లో

మిగతా 2

## ఎన్డీఏకే జై కొట్టిన యాక్సిస్ మై ఇండియా



**ముంబై :** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో యాక్సిస్ మై ఇండియా తన ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తాజాగా గురువారం సాయంత్రం విడుదల చేసింది. బీజేపీ నేతృత్వంలోని అధికార మహాయుతి కూటమి తిరిగి అధికారంలోకి వస్తుందని తేల్చింది. యాక్సిస్ మై ఇండియా నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. మహారాష్ట్రలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) గణనీయమైన విజయం సాధించేందుకు సిద్ధంగా ఉంది. జాతీయ రాజకీయ

మిగతా 2

## మాకు తెలిసింది మానవత్వం



### ప్రజాస్వామ్యం మా డీఎన్ఏ..!!

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
యుద్ధానికి, ఘర్షణలకు ఇది సమయం కాదన్నారు ప్రధాని మోదీ. గయానా పార్లమెంటులో ప్రసంగించిన ఆయన ప్రపంచ శాంతికోసం ప్రతి ఒక్కరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. శ్రీలంక, లేదా మాల్దీవ్స్ ఇలా

మిగతా 2


### కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు
## అర్హురాలు!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
తెలంగాణ మంత్రి కొండా సురేఖ టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నాగార్జున మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం దావా వేశారు. తాజాగా ఆ పరువు నష్టం దావాపై నాంపల్లి కోర్టులో వాదనలు జరిగాయి. మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలకు సంబం ధించిన కౌంటర్‌ను కొండా సురేఖ తరపు న్యాయవాది గురుప్రీత్ సింగ్ దాఖలు

మిగతా 2

### ఫించన్‌దార్లకు కూటమి సర్కార్
# గుడ్‌న్యూస్!



**రెండు నెలలపాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా.. మూడో నెలలో ఆ మొత్తాన్ని ఒకేసారి తీసుకోవచ్చు**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
పింఛన్‌దారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెన్షన్ల పంపిణీని మరింత సరళతరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రెండు నెలలపాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా.. మూడో నెలలో ఆ మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలని నిర్ణయించింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం గురువాం ఉత్తర్వులు జారీ చేసింది వృద్ధాప్య పింఛను తీసుకుంటున్న కుటుంబ యజమాని మరణిస్తే.. అతడి భార్యకు మరుసటి నెల నుంచే వితంతు పింఛను మంజూరు

మిగతా 2



### డీలా పడ్డ జనసేన
## సైనికులు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
అవును సైన్యం డీలా పడింది. నడిపించాల్సిన రాజు మాటలను విని సైన్యం నివ్వెరపోయి డీలా పడింది అని అంటున్నారు. రాజు గట్టిగా నిలబడాలి. గెలుపు మనదే అని చాటాలి. నేనే రాజుని అని కూడా బిగ్ సౌండ్ చేయాలి. కానీ యుద్ధం ఎవరి కోసమో చేస్తూ సైన్యాన్ని నడవమంటే సైనికులు కచ్చితంగా డీలా పడతారు. ప్రస్తుతం జనసేనలో అదే జరుగుతోంది

మిగతా 2

### కిమ్స్‌లో అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు



3

### మహిళలు,విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలి




3

### నిత్యవసరాల ధరలు, కూరగాయలు ధరల నియంత్రణకు
## వర్తకులు సహకరించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :**
నిత్యవసరాల ధరలు, కూరగాయలు ధరల స్థిరీకరణ నియంత్రణకు కిరాణా డీలర్లు కూరగాయల వర్తకులు సమన్వయం వహించి వినియోగదారులకు సరసమైన ధరలకు విక్రయించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి ఆదేశించారు. ధరల స్థిరీకరణ మరియు నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక కలెక్టరేట్ నందు డీలర్లు వర్తకులు గణాంకా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో కూరగాయల ధరలు ఎక్కువగా ఉన్నాయని వాటిని నియంత్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకు డీలర్లు వర్తకులు సహకరించాలని ఆమె సూచించారు. ప్రజలకు విక్రయించే సరుకులు ధరల స్థిరీకరణ



విషయంలో భాగంగా సంస్థాగత రిటైల్ దుకాణాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే నాణ్యమైన సరకులను వినియోగ దారులకు అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆమె తెలిపారు. బహిరంగ మార్కెట్లలో నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో భాగంగా అన్ని రైతు బజార్లలో వంట నూనెలు, కంది పప్పు, ఉల్లి, టమాటాలను అందుబాటులో ఉంచి విక్రయించాలన్నారు ప్రజలకు బియ్యం, కందిపప్పు, వంటనూనె చౌక ధరలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు

మిగతా 2



## ఇకపై నా దారి ఇదే..!

### పోసాని కృష్ణమురళి సంచలన నిర్ణయం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఆకాశమే హద్దుగా విపక్ష కూటమి నేతలపై రెచ్చిపోయిన వారందరికీ చుక్కలు కనిపిస్తున్నాయి. ఇదే క్రమంలో వందల కొద్దీ సోషల్ మీడియా కార్యకర్తలు, పార్టీల నేతలపై కూటమి ప్రభుత్వం కేసులు పెడుతోంది. వీరిలో పలువురిని ఇప్పటికే అరెస్టులు కూడా చేసింది. ఈ క్రమంలోనే గత ప్రభుత్వంలో కూటమి పార్టీల నేతలపై రెచ్చిపోయిన మాజీ ఫిలిం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్, నటుడు పోసాని కృష్ణమురళి కీలక నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాలకు గుడ్ బై చెబ్బుతున్నట్లు వైసీపీ నేత పోసాని

మిగతా 2

### పవన్ సరే...
## లోకేష్ సంగతేంటి ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
పదవులు అన్నవి ఎవరికైనా ఇష్టమే. వాటి మీద ఎంతటి వారికైనా మోజు ఉండడం సహజం. చివరికి రక్తసంబంధం లో కూడా పదవులు చిచ్చు పెడతాయి. దానికి తెలుగు నాట రాజకీయాలు పరికిస్తే చాలు వేరే ఎక్కడి ఉదాహరణలూ అవసరం లేదు. ఇవన్నీ పక్కన పెడితే నిండు సభలో తనకు సీఎం సీటు మీద ఆశ లేదని జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గట్టిగా చాటుకున్నారు. ఏపీకి చంద్రబాబు ఈ టెర్మ్ కాకుండా మరో రెండు టెర్ములు అంటే ఇంకా పదేళ్ళు టోటల్ గా 15 ఏళ్ళ పాటు సీఎం గా ఉండాలని ఆయన బలంగా కోరుకున్నారు. అంటే పవన్ ఆలోచనల మేరకు బాబు సీఎం గా రిటైర్ కావాల్సింది 2038లో అన్న మాట. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ అయిదున్నర దశాబ్దాల ఏజ్ లో ఉన్నారు. మరో పదిహేనేళ్ళు అంటే ఆయనకు సీఎం యోగం కలిగే నాటికి డెబ్బై లోకి వెళ్తారు అని అంటున్నారు. అయినా తాను కోరుకున్నారు కాబట్టి ఆయన ఎంతకాలం అయినా వేచి ఉండగలరు. మరి టీడీపీలో చినబాబు లోకేష్ సంగతేంటి అన్న చర్చ నడుస్తోంది. లోకేష్ ని 2019లో కనుక రెండోసారి టీడీపీ అధికారంలోకి వస్తే సీఎం గా చేస్తారు అని అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. కానీ మధ్యలో వైసీపీ గెలిచి జగన్ సీఎం అయిపోయారు. ఇక 2024లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. కూటమి ప్రభుత్వం కాబట్టి టీడీపీకి 135 మంది ఎమ్మెల్యేలతో బంపర్ మెజారిటీ ఉన్నా బాబు సీఎం గా కొనసాగుతున్నారు. అయినా జమిలి ఎన్నికల తరువాత అయినా టీడీపీ కూటమి మళ్లీ గెలిచి వస్తే లోకేష్ ని సీఎం గా చేస్తారు అన్న ప్రచారం కూడా సాగుతోంది. అంటే 2027లో జమిలి ఎన్నికల్లో కూటమి గెలిస్తే సీఎం

మిగతా 2

## ఒకే దెబ్బకు రెండు పిట్టలు..!



### షర్మిలను అడ్డుపెట్టి బాలయ్యను లాగిన జగన్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి పార్టీల నేతలే లక్ష్యంగా సాగిన సోషల్ మీడియా దాడికి ప్రతీకారం తీర్చుకుంటున్న కూటమి సర్కార్ ఓవైపు.. అలాగే వైఎస్ జగన్ ను టార్గెట్ చేస్తూ చెల్లెలు షర్మిల చేస్తున్న మాటల దాడి

మిగతా 2

## అదానీ గుర్తు పెట్టుకో.. అది అమెరికా!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** అదానీ గ్రూపు సంస్థ ఛైర్మన్ గౌతం అదానీపై అమెరికాలో తీవ్ర అభియోగాలు నమోదయ్యాయి. ఈ విషయం ప్రధానంగా భారత్ లో తీవ్ర సంచలనంగా మారింది. దీంతో... అదానీ గ్రూపులోని పలు కంపెనీల షేర్లు భారీగా పతనం అయ్యాయి. దీనిపై సంస్థ అధికారికంగా స్పందించింది. ఈ మేరకు ఎన్.ఎస్.ఈ.కి లేఖ రాసింది. అవును... గౌతం అదానీపై అమెరికాలో తీవ్ర అభియోగాలు నమోదయ్యాయిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. ఈ కంపెనీ, అధికారులకు భారీ ఎత్తున లంచాలు ఇవ్వజూపడమే గాక, దాని గురించి పెట్టుబడిదారులకు తప్పుడు సమాచరం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడిందని న్యూయార్క్

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## కాలుష్య రాజధాని

దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్య రాజధానిగా కూడా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీతో పాటు, జాతీయ రాజధాని ప్రాంతం (నేషనల్ క్యాపిటల్ రీజియన్-ఎన్.సి.ఆర్) అంతా వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర రీతిలో పెరుగుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎ.క్యు.ఐ) వరుసగా మూడు రోజుల పాటు 500 మార్కును దాటడం ప్రమాద తీవ్రతకు నిదర్శనం. నిపుణులు ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా దీనిని అభివర్ణిస్తున్నారు. కొద్ది రోజుల నుండే దేశ రాజధానిలో విద్యాసంస్థలు మూతపడ్డాయి. జెఎన్‌యు ఆన్‌లైన్ బాట పట్టింది. అనేక ప్రైవేటు సంస్థలు ఇప్పటికే వర్క్ ఫ్రం హెూం విధానాన్ని అమలు చేస్తుండగా, తాజాగా ఢిల్లీ ప్రభుత్వం సైతం 50 శాతం ఉద్యోగులను ఇంటి నుండే పని చేయాలని ఆదేశించింది. బుధవారం ఉదయం తొమ్మిది గంటల లోపే ఢిల్లీ ప్రభుత్వం ఈ ప్రకటన విడుదల చేయడం గమనార్హం. పెద్ద సంఖ్యలో ప్రజానీకం రోగాల బారిన పడటం, రోడ్లన్నీ పొగతో నిండి ఊపిరాడని పరిస్థితి నెలకొనడంతో అత్యవసర పనులుంటేనే ప్రజలు రోడ్ల మీదకు రావాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఇళ్ల దగ్గర కూడా కిటికీలు మూసి ఉంచాలని, నాణ్యమైన ఎయిర్ ప్యూరిఫయర్లు వాడుకోవాలని సూచించింది. వీటన్నింటిని పాటించడం ఎందరికి సాధ్యమవుతుందన్న సంగతి అటుంచితే పరిస్థితి తీవ్రతకు నిదర్శనాలుగా భావించవచ్చు. ఈ స్థాయి విపత్తును కూడా రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తుండటం, ఆప్ సర్కారుకు సహాయ నిరాకరణ చేస్తుండటం మోడీ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. వర్షాలు కురిస్తే కాలుష్యం అదుపులోకి వచ్చే అవకాశం ఉండటంతో మేఘ మథనానికి అనుమతి ఇవ్వాలని ఆప్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం! రెండు సంవత్సరాల క్రితం ఇటువంటి పరిస్థితే నెలకొన్నప్పుడు వాయు కాలుష్యాన్ని రాజకీయ పోరుగా మార్చవద్దని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవడం బాధాకరం. వాయు కాలుష్యంతో ఢిల్లీ ప్రజానీకం రెండు దశాబ్దాలకు పైగా పోరాటం చేస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా అనేకసార్లు జోక్యం చేసుకుంది. అత్యున్నత న్యాయస్థానం జోక్యంతో పంజాబ్, హర్యానాతో పాటు ఢిల్లీ పరిసరాల్లో ఉన్న అనేక రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబట్టే సంఘటనలు గత రెండు సంవత్సరాల్లో కొంత మేర తగ్గిన్నట్లు చెబుతున్నారు. అయినా కాలుష్యం తగ్గకపోగా, మరింతగా పెరుగుతోంది. దీంతో ఇతర కారణాలనూ అధికార యంత్రాంగం అన్వేషిస్తోంది. ఉదాహరణకు ఈ నెల 12వ తేది ఒక్కరోజే ఢిల్లీ నగరంలో 50 వేలకు పైగా పెళ్లిళ్లు జరిగినట్లు, ఆ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చినట్లు అధికారులు గుర్తించారు. వ్యక్తిగత వాహనాల వినియోగం సాధ్యమైనంత మేర తగ్గించాలని, ప్రజా రవాణా వ్యవస్థను గణనీయంగా పెంచాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు పూర్తి స్థాయిలో అమలు కాలేదు. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సి.ఎస్.ఇ) అక్టోబర్‌లో చేసిన అధ్యయనం ప్రకారం ఢిల్లీ స్థానిక వాయు కాలుష్యంలో రవాణా రంగ వాటా సగానికి పైగా ఉందని తేలింది. 2021లో విడుదలైన ఒక నివేదిక ప్రకారం జాతీయ రాజధాని ప్రాంతంలో కాలుష్యానికి పరిశ్రమలు, భవన నిర్మాణ రంగం కూడా ప్రధాన కారణాలే! 30 శాతం ఢిల్లీ నగరంలో నగర పాలక సంస్థ సేవలు అందకపోవడంతో స్థానిక ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ తగలబెడుతున్నారు.

ఈ పరిస్థితులే ఢిల్లీని కాలుష్య రాజధానిగా మారుస్తున్నాయి. చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ రెండు సంవత్సరాల క్రితం రూపొందించిన నివేదికలో కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవిత కాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ హెచ్చరించింది. అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఎటువంటి మార్పులు రాలేదు.



సమిష్టి చర్యల ద్వారానే కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందన్న అంశాన్ని కేంద్రం గుర్తించాలి. ఢిల్లీ ప్రభుత్వం తీసుకునే చర్యలకు అవసరమైన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందచేయాలి. ఎక్కడికక్కడ ప్రజలను చైతన్యవంతం చేయాలి. ఇప్పుడు కూడా ఈ దిశలో కదలకపోతే, భవిష్యత్తులో చేయడానికి ఏమీ మిగలని పరిస్థితి ఏర్పడుతుంది.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## మహారాష్ట్రలో బీజేపీ కూటమి షాక్!

ఏకంగా 178 నుంచి 200 సీట్లు వస్తాయని యాక్సెస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్స్ తేల్చాయి. ఇక, ఎంవీఏ 82-102 సీట్లకే పరిమితమవుతుందని అంచనా వేసింది. ఇతరులకు 6-12 సీట్లు దక్కే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో మహారాష్ట్రలో ఎన్డీఏ మరోసారి అధికారంలోకి రానుందని తెలుస్తోంది.

మహాయుతి కూటమిలోని పార్టీల వారీగా సీట్లను పరిశీలించినట్లయితే..

బీజేపీకి 98-107 సీట్లు (27 శాతం ఓట్ షేర్)

శివసేన (ఏక్‌నాథ్ షిండే)కు 53-58 సీట్లు (13 శాతం ఓట్ షేర్)

ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం)కు 25-30 సీట్లు ( 7 శాతం ఓట్ షేర్ )

జేఎస్ఎస్/ఆర్ఎస్‌వీఏ/ఆర్‌వైఎస్పీకి 2-5 సీట్లు (1 శాతం ఓట్ షేర్)

మొత్తం మహాయుతి కూటమికి 178-200 సీట్లు, 48 శాతం ఓట్ షేర్ వస్తుందని అంచనా వేసింది.

ఇక, ఎంవీఏలోని పార్టీల వారీగా సీట్లు, ఓట్ షేర్ వివరాలు ఇలా ఉన్నాయి..

కాంగ్రెస్ పార్టీకి 28-36 సీట్లు (13 శాతం ఓట్ షేర్)

శివసేన (ఉద్ధవ్ థాక్రే)కు 26-32 సీట్లు (12 శాతం ఓట్ షేర్)

ఎన్సీపీ (శరద్ పవార్)కి 26-30 సీట్లు (11 శాతం ఓట్ షేర్)

ఎస్పీ/పీడబ్ల్యూపీకి 2-4 సీట్లు (1 శాతం ఓట్ షేర్)

మొత్తం ఎంవీఏకు 80-102 సీట్లు, 37శాతం ఓట్ షేర్ లభిస్తుందని యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి

## ఎన్డీఏకే జై కొట్టిన యాక్సిస్ మై ఇండియా

దృశ్యాన్ని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్డీఏకు రాష్ట్రంలో అనుకూలమైన అంచుని పోల్ అంచనా వేసింది. ఖచ్చితమైన సీట్ల సంఖ్య ఇంకా వెల్లడి కానప్పటికీ.. ఈ ఎగ్జిట్ పోల్స్ అధికార కూటమికి బలమైన ఓటరు మద్దతును సూచిస్తున్నాయి. ఈ పరిణామం రానున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు జాతీయ స్థాయిలో ఎన్డీయే స్థానాన్ని పటిష్టం చేయగలదని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, మహారాష్ట్రలోని ప్రాంతాల వారీగా యాక్సెస్ మై ఇండియా తన ఎగ్జిట్ పోల్స్ వివరాలను వెల్లడించింది. మరత్వాడా ప్రాంతంలో 46 సీట్లకు గానూ మహాయుతికి 30 స్థానాలు, ఎంవీఏకు 15 స్థానాలు, ఇతరులకు 1 స్థానం దక్కుతుందని అంచనా వేసింది.

## మాకు తెలిసింది మానవత్వం

ఏ దేశం సంక్షోభంలో కూరుకుపోయినా భారత్ ఆ దేశాలకు అండగా నిలిచిందని, ఎప్పుడూ కూడా స్వార్థం కోసం చూడలేదని మోదీ చెప్పారు. "నేపాల్ నుంచి టర్కీ, సిరియా వరకు ఏ దేశంలో భూకంపాలు సంభవించినా.. ఆ దేశాలకు సహాయం చేయడంలో లేదా స్పందించిన దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది.సహాయం చేసే గుణం భారత సంప్రదాయం.విస్తరణ వాదాన్ని భారత్ ఎప్పుడూ విశ్వసించదు.అంతరిక్షం,సముద్రం అనే రెండు అంశాలపై అన్ని దేశాల సహకారం ఉండాలి తప్ప ఈ రెండు అంశాల కోసం ఘర్షణ, యుద్ధాలు తగదు. ఈ యుగం యుద్ధాల యుగం కాదు" అని ప్రధాని మోదీ అన్నారు.గయానా దేశ అత్యున్నత పురస్కారం "ది ఆర్డర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్"తో ఆదేశ ప్రభుత్వం గౌరవించిన అనంతరం మోదీ పార్లమెంటులో మాట్లాడారు. ప్రపంచ దేశాలు కష్టాల్లో ఉన్నప్పుడు వీలైతే సహాయం చేయడం ఆదేశ ప్రజలకు అండగా ఉండటం అందుకు తగ్గ నిర్ణయాలను మానవీయ కోణంలో తీసుకుంటామని మోదీ చెప్పారు. ప్రజాస్వామ్యం - మానవీయత ముందు అనే నినాదంతో భారత్ ముందుకెళుతోందని విశ్వబంధులా డ్యూటీ చేసుకెళుతోందని మోదీ చెప్పారు. సమ్మిళిత వ్యవస్థ ఏర్పాటు చేయాలంటే అది ప్రజాస్వామ్యం మార్గం ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్న ప్రధాని మోదీ... భారత్ గయానా దేశాల్లో ప్రజస్వామ్యం అనేది డీఎన్ఏలో ఉందని, ముందుచూపు, క్రమశిక్షణగల దేశాలు భారత్ గయానా అని ఆయన కొనియాడారు.

## కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు!

చేశారు. మరోవైపు, నాగార్జున తరపు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇప్పటికే నాగార్జున, ఆయన కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. వాదనల సందర్భంగా నాగార్జున తరపు న్యాయవాది అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునపై కొండా సురేఖ అభ్యంతర వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఆ తర్వాత ఎక్స్‌లో క్షమాపణ కోరుతూ పోస్టు పెట్టారన్నారు. ఎక్స్‌లో మంత్రి కొండా సురేఖ పెట్టిన పోస్టును ఆయన కోర్టు ముందు చదివి వినిపించారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అశోక్ రెడ్డి అన్నారు. ఖచ్చితంగా కొండా సురేఖ క్రిమిన్ చర్యలకు అర్హురాలు అని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యల వల్ల నాగార్జున కుటుంం మానసికంగా ఎంతో కుంగిపోయిందని న్యాయవాది తెలిపారు. నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఆయన కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని నాగార్జున తరుపు న్యాయవాది అశోక్ రెడ్డి వాదించారు. కొండ సురేఖ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాగార్జున అడ్వకేట్ అన్నారు. దీంతో తనపై నాగార్జున వేసిన పరువు నష్టం దావా పిటిషన్ కు నాంపల్లి స్పెషల్ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు కొండా సురేఖ. కొద్ది రోజుల క్రితం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ కన్వెన్షన్ హాల్ కూల్చకుండా ఉండాలంటే నాగార్జునకు మాజీ మంత్రి కేటీఆర్ ఓ కండిషన్ పెట్టారని.. అందుకే నాగచైతన్య, సమంత మధ్య విడాకులు జరిగిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతొ కొండా సురేఖ కామెంట్స్‌పై టాలీవుడ్ సినీ ప్రముఖులు మండిపడ్డారు. అక్కినేని నాగార్జున, నాగచైతన్య, సమంత, ఎన్టీఆర్ వంటి స్టార్స్ కొండా సురేఖ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు.అయితే, అంతకుముందు తన వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ సోషల్ మీడియా వేదికగా సమంతకు క్షమాపణలు చెప్పారు.

## ఫించన్‌దార్లకు కూటమి సర్కార్

చేయనున్నారు. కాగా, ప్రస్తుతం పెన్షన్ దారులు రెండు నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఉంది. ఏదైనా కారణాల వల్ల రెండు నెలల పెన్షన్ తీసుకోకపోతే మూడో నెలలో ముందు రెండు నెలల పెన్షన్ చెల్లించేవారు కాదు. కానీ, పెన్షన్ దారుల కోసం కూటమి ప్రభుత్వం తాజాగా ఈ వెసులుబాటును కల్పించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో మూడు నెలల పెన్షన్ ను లబ్ధిదారులు ఒకేసారి తీసుకునే అవకాశం కలిగింది. ఇక, కుటుంబ యజమాని మరణిస్తే అతడి పెన్షన్ రద్దు అవుతోంది. మృతుడి భార్య వితంతు పెన్షన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. తాజాగా, ఈ నిబంధనను కూడా ప్రభుత్వం మార్చింది. పెన్షన్ తీసుకుంటున్న యజమాని మరణిస్తే.. మరుసటి నెల నుంచి మృతుడి భార్యకు వితంతు పెన్షన్ మంజూరు చేసేలా వెసులుబాటు కల్పించింది. టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాలతో పింఛన్ దారులు హర్షం వ్యక్త చేస్తున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నకల్లో హామీ ఇచ్చినట్లుగానే అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే ఎన్డీఏ ప్రభుత్వం పెంచిన పెన్షన్లు అందిస్తున్న విషయం తెలిసిందే. ప్రతి నెల 3వ తేదీలోపే పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేస్తుండటం గమనార్హం.

మరో ఎన్నికల హామీ నిలబెట్టుకున్న కూటమి సర్కార్..!

ఏపీలో ఐదు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ మరో ఎన్నికల హామీ నిలబెట్టుకుంది. గత వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన ఓ నిర్ణయానికి తాము అధికారంలోకి రాగానే చెక్ పెడతామని హామీ ఇచ్చిన కూటమి.. అన్నట్లుగానే దాన్ని అమలు చేసింది. ఇప్పటికే కేబినెట్ ఆమోదం పొందిన ఆ నిర్ణయానికి ఇవాళ అసెంబ్లీలో సైతం ఆమోద ముద్ర వేసింది. దీంతో రాష్ట్రంలో లక్షలాది ప్రజలకు ఊరట కలగబోతోంది. రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం నిధుల కోసం చెత్త పన్ను విధించింది. ప్రభుత్వ సామాజిక బాధ్యత అయిన పారిశుధ్య నిర్వహణకు పన్ను వసూలు చేయడంతో జనం నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. అయినా పట్టించుకోకుండా ప్రభుత్వం ముందుకెళ్లింది. ఈ దశలో కూటమి పార్టీలు తమను గెలిపిస్తే చెత్త పన్ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అన్నట్లుగానే అధికారం చేపట్టాక చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేశారు. అనంతరం కేబినెట్లో ఈ నిర్ణయాన్ని ఆమోదించారు. ఇప్పుడు అసెంబ్లీలోనూ చట్ట సవరణ చేశారు. చెత్త పన్ను రద్దు చేస్తూ సవరణ బిల్లును అసెంబ్లీలో మున్సిపల్ మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు. దీనికి సభ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వంలో చెత్త పన్ను వసూలు,కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరేలా చేసిన వ్యవహారంపై విచారణ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు. గత ప్రభుత్వం చెత్త సేకరించడానికి పన్ను విధించిందని, సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా వాహనాలు ఏర్పాటు చేసి 40 మున్సిపాలిటీల్లో పన్నులు వసూలు చేసిందని మంత్రి తెలిపారు. చెత్తను సేకరించడానికి నెలకి 51,641రూపాయల నుంచి 62,964 రూపాయల వరకూ చెల్లించేదన్నారు. 2021 లో నవంబర్ నుంచి చెత్త పన్ను వసూల్లు ప్రారంభించారని, నెలకి గృహాలకు 30 రూపాయల నుంచి 120 రూపాయల వరకు వసూలు చేశారని, వాణిజ్య సముదాయాలకు నెలకు 100 నుంచి 10,000 వరకు వసూలు చేసారని తెలిపారు. ఆస్తి పన్ను 50 రూపాయలు ఉన్నవారికి కూడా చెత్త పన్ను సంవత్సరానికి 356 రూపాయలు వేశారన్నారు. 2021 నవంబర్ నుంచి జూలై వరకు 325 కోట్లు బిల్లు అయితే 249 కోట్లు చెల్లించారన్నారు. 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వం మున్సిపాలిటీల్లో ట్యాక్స్ లు పెంచలేదని, గత ప్రభుత్వం వేసిన చెత్త పన్ను పైన కొన్ని జిల్లాలు మహిళ ధర్నాలు చేశారని తెలిపారు. అందుకే చెత్త పన్ను రద్దు చేసేందుకు సవరణ బిల్లును తెచ్చామన్నారు.

## డీలా పడ్డ జనసేన సైనికులు!

అని అంటున్నారు. ఇలా ఎందుకు అంటే పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రకటనలను చూసి అని అంటున్నారు. ఆయన లేటెస్ట్ గా నిండు శాసనసభలో బాబు అయిదు కాదు మరో పదేళ్ళు సీఎం అని స్టేట్ మెంట్ ఇచ్చేశారు. అంటే ఈ అయిదూ కలుపుకుంటే ఏకంగా పదిహేనేళ్ళు అన్న మాట. ఒక మనిషి జీవిత కాలంలో కానీ రాజకీయ పార్టీల జీవిత కాలంలో కానీ టైం కే ఎక్కువ విలువ ఉంటుంది. అందునా రాజకీయాల్లో సీఎం సింహాసనం పట్టాలని అనుకున్న వారికి అయిదేళ్ళు భారంగా గడుస్తాయి. వైసీపీ ప్రస్తుతం అదే భారంతో తల్లకిందులు అవుతోంది. మరి జనసేనలో అయితే ఆశలు రెట్టింపుగా ఉన్నాయి. అవి ఏ రోజుకి ఆరోజు మరింతగా పెరుగుతున్న వేళ పవన్ ఇచ్చిన ఈ స్టేట్ మెంట్ టో శ్రేణులు పూర్తిగా డీలా పడిపోయాయని అంటున్నారు ఎపుడైనా తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సీఎం అవుతారని కళ్ళకు ఒత్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్న జనసేన సైనికులకు పవన్ తాజా పోకడలు నిరాశలో ముంచుతున్నాయా అని అంటున్నారు. పవన్ తో ఉంటూ ఆయనను కాపు కాస్తూ కంటికి రెప్పలా చూసుకుంటూ వస్తున్న అపరిమితమైన అభిమాన జనం ఆయనే సీఎం గా భావిస్తున్నారు. కానీ పవన్ మాత్రం మరో పది నుంచి పదిహేనేళ్ళ పాటు బాబే ఏపీకి సీఎం అని చెబుతున్న మాటలు వారికి ఏమాత్రం రుచించడం లేదని అంటున్నారు మరి పవన్ పాలిటిక్స్ ఆయన వ్యూహాలు ఇదే విధంగా ఉంటే ఆయన ఎప్పటికీ సీఎం కాలేరని అంటున్నారు. ఏపీ పాలిటిక్స్ చూస్తే సామాజిక వర్గాల పరంగా చీలిపోయి ఉంది. చంద్రబాబుకు కమ్మలు, జగన్ కి రెడ్లు మద్దతు ఇస్తున్నట్లే పవన్ కి బలమైన కాపుల మద్దతు ఉంది అని అంటారు అయితే పవన్ ఇపుడు ఇచ్చిన స్టేట్ మెంట్ తో జనసేన నాయకులకు అభిమానులకే కాదు ఒక బలమైన సామాజిక వర్గానికి కూడా ఏమీ అర్థం కాకుండా పోయిందని అంటున్నారు. పవన్ ఇంత బోల్డ్ గా సమయం సందర్భం కూడా చూసుకోకుండా ఈ రకమైన స్టేట్ మెంట్ అది కూడా నిండు శాసనసభలో ఇస్తారని అసలు ఊహించలేకపోతున్నామని వారు అంతా అంటున్నారు. పవన్ ఆవేశంతో చేసిన స్టేట్ మెంట్స్ ఆ తరువాత ఇబ్బందులు తెస్తాయని కూడా గుర్తు చేస్తున్నారు.

## వర్తకులు సహకరించాలి

తీసుకుందన్నారు. బజార్లో సరుకులలో వ్యత్యాసంపై గణాంకాలు మార్కెటింగ్ అధికారులు డీలర్లతో సమీక్షించారు అన్ని నిత్యవసరాల వస్తువుల ధరలు ఎలా తగ్గించాలన్న విషయమై కూలంకషంగా చర్చించారు రైతు బజార్లు సక్రమంగా పనిచేయక పోవ డానికి గల కారణాలను ఆమె అడిగి తెలుసుకు న్నారు. స్థానికంగా రైతు బజార్లో రైతులు తమ పండించిన పంటలను విక్రయించుకునేందుకు ముందుకురారని రైతు బజార్ స్టేట్ అధికారి వివరణ ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం 38 నిత్యవసర వస్తువుల ధరల నియం త్రణపై నిత్యం సమీక్షిస్తోందని ఆ మేరకు క్షేత్రస్థాయిలో ధరలు ఉండాలని ఆమె సూచించారు. అధిక ధరకు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెూల్సేల్ రిటైల్ ధరలపై ప్రతిరోజూ కేంద్రానికి నివేదిక పది రోజులు పాటు ఆన్లైన్ యాప్లో సమర్పించాలని గణాంకా అధికారులను పది రోజులు నివేదిక రెగ్యులర్గా సమర్పించిన పిదప జిల్లాలో ధరల నియంత్రణ రిపోర్టింగ్ కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వమే స్థాపించి గణాంక అధికారుల సమన్వయం తో రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తుందన్నారు. పామాయిల్ 130 సన్ ఫ్లవర్ 145 బియ్యం సూపర్ ఫైన్ 55 మినపప్పు 105 పెసరపప్పు 110 వేరుశెనగ నూనె 150 కందిపప్పు 148 రూపాయలకు విని యోగదారులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు ప్రతి వినియోగదారుడు సద్వి నియోగం చేసుకో వాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ జిల్లా మార్కెటింగ్ అధికారిని కే విశాలాక్షి గణాంకా అధికారులు డీలర్లు కిరాణా షాప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై నా దారి ఇదే..!

కృష్ణమురళి ఇవాళ హైదరాబాద్ లో ప్రకటించారు. ఇక నుంచి తాను రాజకీ యాలు మాట్లాడనన్నారు. అలాగే ఇక నుంచి ఏ రాజకీయ పార్టీతో తనకు సంబంధం లేదని పోసాని ప్రకటించారు. వైసీపీనే కాదు ఇప్పటి వరకు ఏ పార్టీలో తనకు సభ్యత్వం లేదని కూడా ఆయన చెప్పేశారు. ఇక ఏ పార్టీని పొగడను, మాట్లాడను, విమర్శించనని తేల్చిచెప్పేశారు.

## లోకేష్ సంగతేంటి ?

అయ్యేది ఈసారి లోకేష్ అని అంటున్నారు. వాటిని పూర్వపక్షం చేసేలా పవన్ కళ్యాణ్ తాజా ప్రకటన ఉందని అంటున్నారు. బాబే ఎప్పటికీ కూటమికి సీఎం అంటే మరి లోకేష్ బాబు ఆశలు ఏమి కావాలి అన్న చర్చ కూడా టీడీపీ యూత్ వింగ్ తో పాటు చాలా మందిలో కలుగుతోంది. చంద్రబాబు వయసు ఏడున్నర పదులు. షెడ్యూల్ ప్రకారం 2029లో ఎన్నికలు జరిగితే బాబుకు ఎనభై ఏళ్ళు వస్తాయి. ఇవన్నీ కళ్ళ ముందు ఉండగా బాబే 2039 దాకా సీఎం అంటే మరో పదిహేనేళ్ళు అంటే లోకేష్ బాబుకు కూడా అప్పటికి అయిదున్నర పదుల వయసు దాటేస్తుంది. పైపెచ్చు ఆయన ఆశలు కూడా అప్పటిదాక దాచుకోవాల్సిన అవసరం ఉంటుంది. మరి లోకేష్ తన తండ్రి సీఎం కాబట్టి తాను ఆగినా ఆయన చుట్టూ అల్లుకున్న యంగ్ టీం ఆగుతుందా అన్నది కూడా చర్చగా ఉంది. వీటితో పాటు మరో పాయింట్ ఏంటి అంటే చంద్రబాబు తరంలోని వారు చాలా మంది కేంద్ర స్థాయిలోకి వెళ్ళి కీలకమైన మంత్రులుగా పనిచేస్తూ వచ్చారు. బాబు ఎప్పటికీ సీఎం గానే ఉండిపోవాలా అన్న చర్చ కూడా ఒక వైపు సాగుతోంది. చాన్స్ దొరికితే బాబు ప్రధాని కూడా ఎందుకు కాకూడదు అన్నది కూడా మరో చర్చగా ఉంది. జమిలి ఎన్నికల్లో మెజారిటీ ఎవరికీ రాకపోతే గోల్డెన్ చాన్స్ తగిలితే దేశంలోకి సీనియర్ మోస్ట్ లీడర్ గా బాబు ప్రధాని పదవికి ఎందుకు పోటీ పడకూడదు అన్నది కూడా ఉంది. అటు ఎన్డీయేకు ఇటు ఇండియా కూటమికి కూడా బాగా కావాల్సిన నేతగా బాబు ఉన్నారు అని గుర్తు చేస్తున్నారు. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా బాబు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పితే ఆయన వారసుడిగా సీఎం సీట్లో లోకేష్ కూర్చునే అవకాశాలు కూడా మెండుగా ఉంటాయని అంటున్నారు. అలా భవిష్యత్తు రాజకీయం ఎవరూ ఊహించనిది కూడా జరగవచ్చు అని అంటున్నారు.

## ఒకే దెబ్బకు రెండు పిట్టలు..!

మరోవైపు రాజకీయాన్ని రంజుగా మార్చేశాయి. ఇలా తనను టార్గెట్ చేస్తున్న వీరిద్దరికీ వైఎస్ జగన్ ఒకే దెబ్బతో ఘాటు కౌంటర్ ఇచ్చారు. దీంతో అటు ప్రభుత్వం కానీ, ఇటు షర్మిల కానీ మాట్లాడలేని పరిస్థితి ఎదురవుతోంది. నెల రోజులుగా ఏపీలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలే లక్ష్యంగా ప్రభుత్వం అరెస్టులు, కేసులకు దిగుతోంది. అదే సమయంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా గతంలో తనతో పాటు తల్లి విజయమ్మను కూడా వైసీపీ సోషల్ మీడియాతో టార్గెట్ చేయించిన జగన్ పై భగ్గుమంటున్నారు. దీంతో డిఫెన్స్ లో పడినట్లు కనిపించిన వైఎస్ జగన్ నిన్న వీళ్లిద్దరికీ ఒకేసారి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యంగా కూటమి, వైసీపీ ఇద్దరికీ ఉమ్మడి బాధితురాలు అయినా కేవలం తనను మాత్రమే టార్గెట్ చేస్తున్న షర్మిలకు జగన్ సరైన కౌంటర్ ఇచ్చారు. గతంలో అన్న జగన్ తో సత్సంబంధాలు ఉన్నప్పుడు ఆయన ఆధ్వర్యంలోని సాక్షి ఛానల్ కు వైఎస్ షర్మిల ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో టీడీపీ ఎమ్మెల్యే కమ్ చంద్రబాబు బావమరిది కూడా అయిన నందమూరి బాలకృష్ణ ఇంటి నుంచి తనపై జరిగిన సోషల్ మీడియా దాడిని షర్మిల తీవ్రంగా ఆక్షేపించారు. అంతే కాదు దీనికి ఆధారంగా ఆ పోస్టులు పెట్టిన ఐపీ అడ్రస్ లు కూడా ఉన్నాయని వెల్లడించారు. ఇప్పుడు ఆ వీడియోను నిన్న జగన్ తన ప్రెస్ మీట్లో బయటపెట్టారు. షర్మిల అప్పట్లో బాలకృష్ణపై చేసిన విమర్శలను గుర్తుచేస్తూ ఇప్పుడు జగన్ ఆ వీడియో బయటపెట్టడం వెనుక రెండు ప్రయోజనాలు కనిపిస్తున్నాయి. అందులో ప్రధానమైనది సోషల్ మీడియా పోస్టుల విషయంలో ప్రభుత్వం వైసీపీపై చేస్తున్న దాడిని తిప్పికొట్టేలా బాలకృష్ణ గతంలో చేసిందీ ఇదేగా అన్న విషయాన్ని బయటపెట్టారు.

## అదానీ గుర్తు పెట్టుకో.. అది అమెరికా!

ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఇందులో భాగంగా... 20 ఏళ్లలో అదానీ, దాని అనుబంధ సంస్థలు 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందాడం కోసం భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. దీంతో.. గౌతం అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానితో పాటు మరో ఏడుగురిపై కేసులు నమోదయ్యాయి. డాలర్ డినామినేషన్స్ బాండ్ల జారీ నిలివేత!: ఈ సందర్భంగా స్పందించిన అదానీ సంస్థ... యునైటెడ్ స్టేస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ జస్టిస్, యునైటెడ్ స్టేట్స్ సెక్యూరిటీస్ %ఉ% ఎక్స్ఛేంజ్ కమిషన్ లు మా బోర్డు సభ్యులు గౌతం అదానీ, సాగర్ అదానీకి వ్యతిరేకంగా క్రిమినల్ నేరారోపణలు జారీచేశాయని.. ఇదే సమయంలో వినీత్ జైన్ పై కూడా అటువంటి నేరారోపణలు చేసిందని వెల్లడించింది. ఈ పరిణామాల నేపథ్యంలో.. మా అనుబంధ సంస్థలు ప్రస్తుతం ప్రతిపాదిత యూఎస్డీ డినామినేటెడ్ బాండ్ ఆఫర్లను కొనసాగించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు గురువారం స్టాక్ మార్కెట్ కు అందజేసిన ఫైలింగ్ లో పేర్కొంది. ఈ ఆఫర్ విలువ 600 మిలియన్ డాలర్లు. భారీగా పతనమైన అదానీ షేర్లు!: ఈ పరిణామల నేపథ్యంలో అదానీ గ్రూపులోని పలు కంపెనీల షేర్లు భారీగా పతనం అయ్యాయి. ఇందులో భాగంగా... అదానీ ఎంటర్ ప్రైజెస్ 20%, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 20%, అదానీ గ్రీన్ ఎనర్జీ 18%, అదానీ పోర్ట్స్ 15%, అదానీ టోటల్ గ్యాస్ 15%, అదానీ పవర్ 14%, అదానీ సిమెంట్స్ 12%, అదానీ విల్మార్ 10% నష్టపోయాయి. మొత్తంగా గ్రూపు కంపెనీల మార్కెట్ విలువ రూ.14.28 లక్షల కోట్ల నుంచి రూ.12.42 లక్షల కోట్లకు పడిపోయినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో.. ఈ గ్రూపులో పెట్టుబడిదారు అయిన అమెరికాకు చెందిన జీక్యూజీ పార్టర్నర్స్ కి సంబందించిన షేర్లు కూడా ఏకంగా 25% కుంగినట్లు తెలుస్తోంది. అమెరికాతో అంత ఈజీ కాదు!: భారత్ లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గౌతం అదానీ, మరో ఏడుగురితో కలిసి అధికారులకు లాంచాలు ఆఫర్ చేశారని.. ఇదే సమయంలో బ్యాంకులు, ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు యత్నించారని ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్.బీ.ఐ) ఆరోపిస్తోంది.

## మహిళలు,విద్యార్థినీలు

# అప్రమత్తంగా ఉండాలి

ఆర్.డి.ఓ అర్ కృష్ణనాయక్.. ఆత్మహత్య ఒకటే పరిష్కారం కాదు

సామూహిక హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి.. లా విద్యార్థినికి న్యాయం చెయ్యాలి

డా.టి.కె విశ్వేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ సౌందర్య

రాజమహేంద్రి కళాశాల విద్యార్థినిలు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన : సబ్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పణ






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల విశాఖపట్నంలో ప్రేమ, పెళ్లి పేరుతో దగ్గర అయ్యి మూడవ సంవత్సరం లా కోర్సు చదువుతున్న ఒక యువతిని నమ్మించిన యువకుడు ఆమెను బలవంతంగా అత్యాచారం చేయడమే కాకుండా తన స్నేహితులతో కలిసి పలుమార్లు అత్యాచారం చేసిన సంఘటన కు వ్యతిరేకంగా గురువారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్,డిగ్రీ అండ్ పీ.జీ.కళాశాల విద్యార్థినిలు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్దకు చేరుకొని నిరసన తెలిపి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డిఓ) ఆర్ కృష్ణ నాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినీలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదం రాకుండా ముందే తగు చర్యలు తీసుకొని దానికి అనుగుణంగా ప్రవర్తిస్తే ఇటువంటి అఘాయిత్యాలు సమాజంలో జరగకుండా ఉంటాయని విద్యార్థుల కు సూచించారు. బాధితులకు ఆత్మహత్య ఒకటే పరిష్కారం కాదని చెబుతూ ప్రజలకు సహకరించడానికి పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, అలాగే ప్రభుత్వం కూడా వెన్నుదన్నుగా ఉంటుందని ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించేటట్టు ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు చేస్తారు అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థినులు అందరూ చదువు మీద పూర్తి దృష్టి సారించి మంచి మార్కులతో పాస్ అయ్యి డిగ్రీలు సంపాదించి తద్వారా ఉన్నత ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడాలని తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు ఎన్.ఎస్.ఎస్. పి.ఓ లు దంటు వీర వెంకట్రావు,ఎం.కే.ఎస్. ప్రసాద్ మరియు క్లర్క్ కే. సుధారాణి మరియు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కిమ్స్‌లో అందుబాటులో

# అత్యాధునిక వైద్య సేవలు

రాష్ట్రంలోనే తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత ఓ.సి.టీ, రొటాబ్యులేషన్ ద్వారా గుండె చికిత్సలు

కిమ్స్ సీఈవో,ఛీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రామరాజు బృందం వెల్లడి






రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఎన్నో ఉన్నత అత్యాధునిక వైద్య విధానాలను అందుబాటులో ఉంచిన రాజమండ్రి కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ యాజమాన్యం ఇప్పుడు అడ్వాన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ ) ఆధారంగా చేసే ఓ.సి.టి వైద్య చికిత్స కూడా అందుబాటులోకి తెచ్చినట్లు కిమ్స్ సీఈవో,ఛీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్.రామరాజు చెప్పారు. ఇది రాష్ట్రంలోనే తొలిసారి రాజమండ్రిలో ఈ విధానం అందుబాటులో ఉందని తెలిపారు.కార్డియాలజి సర్జన్ డాక్టర్ సతీష్, కార్డియాలజిస్టులు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ఫణి తేజ, డాక్టర్ రేవంత్ డాక్టర్ చెన్నకేశవ మరియు కార్డియాక్ సర్జన్ డాక్టర్ పుష్యమి తదితరులతో కలసి హెూటల్ షెల్టాన్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2001లో బొల్లినేని కిమ్స్ ప్రారంభించి, యాంజియోగ్రామ్, బైపాస్ సర్జరీ, రోటా బ్లషన్ వంటివి చేయడానికి ముందుకొస్తే చాలామంది ఆశ్చర్యపోయారని,హైద్రాబాద్, బెంగుళూరులకు వెళ్లిపోతామని అన్నపుడు పేషేంట్స్ లో అవగాహన పెంచి ఇక్కడే ఆపరేషన్లు చేయడం ప్రారంభించామని డా.రామరాజు గుర్తుచేసుకున్నారు.తర్వాత కాలంలో డా సతీష్ చేరారని, హాస్పిటల్ లో ఇప్పటివరకు చేసిన ఆపరేషన్స్ లో 13వేల సర్జరీలు డా.సతీష్ ఒక్కరే చేసి రికార్డు నెలకొల్పారని తెలిపారు. స్టెంట్స్ వేయడం, ఆపరేషన్లు చేయడం, బ్లాక్స్ ని క్లియర్ చేయడం ఇలా ఎన్నో వైద్య విధానాలతో పేషేంట్స్ కి మంచి చికిత్స అందిస్తూ వస్తున్న కిమ్స్ ఇప్పుడు మరిన్ని కొత్త వైద్య విధాలను అందుబాటులోకి తెచ్చినట్లు డాక్టర్ రామరాజు వివరించారు. సాధారణంగా వందమందిలో ఒక్క గుండె వ్యాధిగ్రస్తుడికి అయోర్టిక్ చాలా సన్నగా ఉంటుందని,అటువంటి గుండె వ్యాధిగ్రస్తులకు కూడా వాల్వు లు రీప్లేస్మెంట్ చేసి రూట్ డైలేషన్ ప్రొసీజర్ ద్వారా ఇప్పటికీ పదిమంది గుండె వ్యాధిగ్రస్తులకి పైగా విజయవంతంగా అమర్చినట్లు డాక్టర్.రామరాజు చెప్పారు.అలాగే అయోర్టిక్ వాల్, అసెండింగ్ అయోర్ట రీప్లేస్మెంట్ ప్రొసీజర్లు (బెంటల్ ప్రొసీజర్) హైదరాబాద్ లో మాత్రమే అందుబాటులో ఉండేదని అయితే ఈ ఆధునిక చికిత్స ఇప్పుడు కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ లో కూడా అందుబాటులో ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నామని ఆయన అన్నారు.బ్రెయిన్ స్ట్రోక్ , పునరావృత్త బ్రెయిన్ స్ట్రోక్ చికిత్సకు అవసరమైన కరోటేడ్ ఎండర్టెక్టమీ ప్రొసీజర్ కొంతమందికే అవసరపడే ఈ వైద్య విధానంతో దాదాపు 60 మంది వ్యాధిగ్రస్తులకు దిగ్విజయంగా చికిత్సలు అందించి,మెరుగైన జీవితాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. అత్యాధునిక వైద్య విధానాలని రాజమండ్రి కిమ్స్ బొల్లినేని హాస్పిటల్లో అందరికీ అందుబాటులో ఉంచినందున వినియోగించుకోవాలని డాక్టర్ రామరాజు కోరారు. ఈసందర్భంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గుండె రక్తనాళాలను శుద్ధిచేసి,స్టెంట్స్ ఎలా వేస్తారో, రక్తనాళాలు పగిలిపోయినపుడు, ఉబ్బినపుడు ఎలాంటి చికిత్స అందిస్తున్నామో వివరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విధులు బాధ్యతలపై శిక్షణ

డిసెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి జిల్లాలో 20 పోలింగు కేంద్రాల ఏర్పాటు : కలెక్టర్ పి ప్రశాంతి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో పాల్గొనే మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ఇందుకు సంబంధించి శిక్షణ సామాగ్రిపై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఏఆర్వో, సహాయ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాల నిర్వహణ, పోలింగ్ రోజున విధులు నిర్వహించే విధివిధానాలపై శిక్షణ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా కలెక్టరు ప్రశాంతి,డీ ఆర్వో టి సీతారామమూర్తి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది నిర్వహించే విధులపై స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. సార్వత్రిక ఎన్నికల విధానంలో ఈ వి ఎమ్ యంత్ర పరికరాలతో కాకుండ, బ్యాలెట్ పేపర్ ఉపయోగించి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫారం 16 ద్వారా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల విధుల్లో భాగంగా సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే క్రమంలో బాధ్యతలు ఉంటాయన్నారు.ఫారం నెంబర్ లలో మార్పు తప్ప ఒకే విధంగా భర్తీ చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో అనుభవం ఉన్న వారినే పోలింగ్ కేంద్రాల విధుల్లో నియమిస్తున్నట్లు తెలిపారు. సక్రమంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లకు అవగాహనా కల్పించడం, ఓటరు స్లిప్ మడత పెట్టడం పై తగిన జాగ్రత్తలు తీసుకుంటే, ఇన్వాలిడ్ ఓటు లేకుండా చూడడం సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో ఓటు లెక్కింపు ప్రక్రియ ఉంటుందని కలెక్టరు



తెలియ చేశారు. మొదటి పోలింగ్ అధికారి విధులు, బాధ్యతలు, సవాల్ ఓటు ,టెండర్ ఓటు ,అంధుల నిస్సహాయ ఓటు వేసే విధానంలో అవగాహన కల్పించడం జరిగింది. బ్యాలెట్ బాక్సు, బ్యాలెట్ పేపర్, మార్క్డ్ కాపీ, పేపర్ సీల్, మెటల్ సీల్, రబ్బర్ స్టాంప్, ఫారం 14, 15 , 16 పై అవగాహన కల్పించడం జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద లోపలికి రావడానికి, బయటకు వెళ్ళడానికి వేరే వేరే మార్గాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతులకి ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి ఎమ్. మాధురీ, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మోకాలు మార్పిడికి

# అత్యంత అడ్వాన్స్డ్ చికిత్స

నవ్యాంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా 'నీ ప్లస్'అగ్మెంటెడ్ రియాలిటి సాంకేతికత

24 న ఉచిత మెగా అవగాహన శిబిరం

ముందుగా రిజిస్ట్రేషన్ పొందిన మొదటి 100 మందికి సర్జరీ పై రాయితీ

యూనివర్సల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ ఆరుమిల్లి రాజేంద్రబాబు వెల్లడి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉభయగోదావరి జిల్లా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలనే లక్ష్యంతో, రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 'నీ ప్లస్' అగ్మెంటెడ్ రియాలిటీ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు దానవాయిపేటలోని యూనివ ర్సల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆరుమిల్లి రాజేంద్రబాబు చెప్పారు.గురువారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ' నీ ప్లస్' ద్వారా మోకాలు మార్పిడి చికిత్సలను అత్యంత కచ్చితత్వంతో సులువుగా చేయవచ్చని, ఈ విధానంలో అతి తక్కువ కోతతో సర్జరీ చేయడం వల్ల పేషెంట్ త్వరగా కోలుకోగలుగుతారని తెలిపారు. ఏ విధమైన రక్తస్రావం ఉండదని ఆపరేషన్ చేసిన 3వ రోజే పేషేంట్ ని డిశ్చార్జ్ చేస్తామని, పేషేంట్ కూడా సులువుగా నడవ వచ్చని తెలిపారు. ఆర్థికంగా వెనకబడిన వారందరికీ ఈ చికిత్సలు అందచేయాలన్న లక్ష్యంతో దానవాయిపేట లోని తమ హాస్పిటల్ కార్యాలయం ఈనెల 24 ఉచిత మెగా శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ మెగా శిబిరంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న మొదటి 100 మందికి సర్జరీలపై రాయితీ సౌకర్యం ఇస్తామని,ఈ అవకాశం పొందగోరువారు తమ హెల్ప్ లైన్: 90325 27999 08832555533 /44 నందు సంప్రదించ వచ్చునని తెలి పారు. తమ ఆసుపత్రిలో అత్యంత అనుభవ జ్ఞులైన వైద్య నిపుణులు, అంతర్జాతీయ స్థాయి సాంకేతికతో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. విలేకరుల సమావేశం లో డాక్టర్ ఆరుమిల్లి కృష్ణ ఫణింద్ర ప్రసాద్, డాక్టర్ ప్రశాంతి కోనేరు, డాక్టర్ స్ఫూర్తి కొల్లూరి పాల్గొన్నారు.

# మోసం చేసిఅన్నదమ్ముల ఆస్తిని స్వాధీనం చేసుకున్న ఆఖరి తమ్ముడు

**సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామం తన్నీరు రామారావు, నరసాయమ్మ దంపతులకు నలుగురు మగపిల్లలు మాత్రమే కలిగి ఉన్నారని తన్నీరు సత్యనారాయణ, తన్నీరు అచ్యుత రామారావు,తన్నీరు బుల్లబ్బాయి, తన్నీరు కోటేశ్వరరావు కలిగి ఉండగా అందరికీ వివాహాలు జరిగి వాళ్ల పిల్లలతో జీవనం సాగి స్తున్నారు. తండ్రి తన్నీరు రామారావు 22 సంవత్సరాల క్రితం మరణించాడని ఇప్పుడు వృద్ధాప్యంలో ఉన్న తల్లికి గత కొంతకాలంగా నలుగురు సమానంగా బాబోగులు చూసేవారమని 665/2 సర్వే నెంబర్ గల 0.90 సెంట్లు గల పంట భూమి తల్లి పేరున ఉంచి ఆమె తదానంతరం పంచుకుందామని అనుకోగా ఆఖరి తమ్ముడు తన్నీరు కోటేశ్వరరావు కుట్రపూరితంగా స్వాధీనం చేసుకొనడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని తన్నీరు కుటుంబ అన్నదమ్ములు విలేకరులకు తెలిపారు. నేటి కూటమి ప్రభుత్వం,జిల్లా



కలెక్టర్, మండల రెవెన్యూ అధికారి,గ్రామ విఆర్ఓ చొరవచేసి మా నలుగురు అన్నదమ్ములకు దక్కాల్సిన భూమిని సమానంగా పంచి ఇవ్వాలని వేడుకుంటున్నామని తన్నీరు సత్యనారాయణ, తన్నీరు అచ్యుత రామారావు, తన్నీరు బుల్లబ్బాయి విలేకరులకు తెలిపారు. మా తల్లి తన్నీరు నరసాయమ్మ(85) వయసు కలిగిన వారని మా అన్నదమ్ములలో ఎవరి దగ్గర ఉన్నా సంతోషంగా బ్రతికేందుకు ఆమెకు గత కొన్ని ఏళ్ళగా వృద్ధాప్య పింఛన్ వస్తుందని అలాగే ఆమె పేరున ఉన్న పంట భూమి వలన పంట భరోసా వస్తుందని అన్నారు. గ్రామంలో కొంతమంది పెద్దమనుషులు కావాలనే కుట్రపూరితంగా మా తమ్ముడు అయిన కోటేశ్వరరావుతో చేతులు కలిపి మా అమ్మకు లేనిపోని మాయ మాటలు చెప్పి అన్నదమ్ములకు అందరికీ సమానంగా దక్కాల్సిన భూమిని మా తమ్ముడి ఒక్కడికి మాత్రమే ఇవ్వాలని మాలో మాకు గొడవలు వచ్చే విధంగా చేస్తున్నారని వారు ఆవేదన చెందారు. అప్పులు చేసి మా కుటుంబ పోషణ చేసుకుంటున్నామని మాకు ఎటువంటి ఆస్తులు లేవని మా అమ్మ పేరుతో ఉన్న కాస్త ఆస్తిని మాకు దక్కకుండా మా చిన్న తమ్ముడు పేరున వచ్చే విధంగా కొందరు కుట్ర చేస్తున్నారని దాంతో నిరాశ్రయులైన మాకు జిల్లా కలెక్టర్,మండల రెవెన్యూ అధికారులు దయవుంచి మాకు సమాన న్యాయం చేయాలని విన్నవించుకుంటున్నామని సత్యనారాయణ, అచ్యుత రామారావు,బుల్లబ్బాయి అంటున్నారు. లేనిపక్షంలో రెక్కాడితేనే గానీ డొక్కాడని కుటుంబాలని ఆత్మహత్య చేసుకొవడం తప్ప మాకు ఎటువంటి ఆస్కారం లేదని ఆ కుటుంబం విలేకరుల ఎదుట వాపోయారు.

## ఎండియు ఆపరేటర్ కుటుంబానికి

# ఆర్థిక సాయం అందజేత




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అర్బన్ (ఎండియు)ఆపరేటర్ పాము గంగాధర్ గుండెపోటుతో సెప్టెంబర్ 15వ తేదీన మరణించారు. శ్రీ అన్నపూర్ణ రాజమహేంద్రవరం అర్బన్ (ఎండియు)ఆపరేటర్ యూనియన్ అసోసియేషన్ తరపున ఆపరేటర్లు అందరూ కలిపి 50,000 రూపాయలు ఆర్థిక సాయం చేసారు. అలాగే కాకినాడ జిల్లా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్ 25 వేల రూపాయలు అందజేయడం జరిగింది.అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి రామదాసు 4000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తం డబ్బుని రాజమహేంద్రవరం అర్బన్ ఏ ఎస్ ఓ రామాంజనేయులు, రాజమహేంద్రవరం అర్బన్ సీతానగరం మండలాల ఎం ఎస్ ఓ నాగలక్ష్మి ,రూరల్ ఎం ఎస్ ఓ ప్రభాకర్ చేతుల మీదుగా నగదు బాధితురాలు కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమానికి రాజమహేంద్ర అర్బన్ ఎండియు ప్రెసిడెంట్ ఆరే శ్రీను (చిన్ని), గౌరవ అధ్యక్షులు గారా త్రినాథ్,వైస్ ప్రెసిడెంట్ సుశాంత్ సింగ్, అబ్బాస్ సర్కిల్,డానియల్ రాజు. వెన్నపు శివకుమార్,డీలర్లు ప్రెసిడెంట్ నమ్మి వెంకటేశ్వరావు, జామీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### ముమ్మిడివరంలో ఘనంగా జాయ్ నివాస్‌లో

## సాల్మన్ చక్రవర్తి జన్మదిన వేడుకలు

**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** ముమ్మిడివరంలో ధన వర్ష బ్యాంకు పక్కన ఉన్న జాయ్ నివాస్‌లో ఈరోజు గెడ్డం ఏసుదాసు, విజయరత్నం కుమారుడు సాల్మన్ చక్రవర్తి కాకినాడ స్మార్ట్ సిటీ సిడిఒగా పని చేస్తున్న గడ్డం సాల్మన్ చక్రవర్తి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముమ్మిడివరం నగర కమిషనర్ పి రవివర్మ విచ్చేసి సోలోమాన్ చక్రవర్తికి పూలకుచ్చెలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, గడ్డం బుజ్జి, జీవన్ రేఖ, ప్రసాద్‌రావు, మున్సిపల్ సిబ్బంది, భాస్కర్, శివ, రాజు, మొదలగు వారు పాల్గొన్నారు.




## విజయవంతమైన శెట్టిబలిజ వన సమరాధన

రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-రామచంద్రపురం పట్టణంలో రాజకీయ పార్టీలకతీతంగా జరిగిన నియోజకవర్గ స్థాయి శెట్టిబలిజ కార్తీక వన సమారాధన విజయవంతం కావడం నిజంగా ఆనందకరమని,కని విని ఎరుగని రీతిలో అధిక సంఖ్యలో శెట్టిబలిజ సంఘీయులను ఒకరినొకరు కలిపే ఈ సమారాధన అద్భుతం ఎప్పుడూ లేని విధంగా సంఘీయులు ఆటపాటలతో పెద్దలు ఉపన్యాసాలతో బ్రహ్మాండమైన విందు భోజనంతో పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమాన్ని సహకరించిన శెట్టిబలిజ సంఘీలందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నామని సంఘ పెద్దలు తెలియజేసారు.

## శెట్టిబలిజ సోదరులారా కదలిరండి..

### 24న కార్తీక వన సమారాదన



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** నవంబర్ 24 ఆదివారం శెట్టిబలిజ కార్తీక వన సమారాధన జరుగుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్థానిక కొంకాపల్లి లోని సత్తెమ్మ చెట్టు ఆలయం వద్ద అమలాపురం శెట్టిబలిజ సంఘీయుల పాత్రి కేయుల సమావేశం గురువారం జరిగింది. ఈ వనసమారాధన పార్టీలకు అతీతంగా జరుగుతుందని, జిల్లాలోని శెట్టిబలిజ సంఘ పెద్దలు పిల్లి సుభాష్ చంద్రబోస్, చెల్లుబోయిన వేణు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, మంత్రి సుభాష్,రెడ్డి సుబ్రహ్మణ్యం తో పాటుగా మాజీ మంత్రులు, ఎంపిలు, అమలాపురం సంఘ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. గత సంవత్సరం జరిగిన వన సమారాధనకు అంతకు మించి అధిక సంఖ్యలో శెట్టిబలిజ సంఘీయులు, వాహనాల నిలుపుదలకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని సత్యం తెలియజేశారు. ముఖ్యంగా యువకులు ఏ పార్టీ జెండాలు ఈ వనసమారాధనలో ప్రదర్శించకూడాదని, మోటార్ బైక్‌ల సైలెన్స్‌లు తీయడం వంటి పనులు చేయరాదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మామిశెట్టి శివరామ ప్రసాద్, చెల్లుబోయిన రాంబాబు, రాయుడు సత్యరుషి, గుత్తుల శ్రీనివాస్,బొంతు సత్తిబాబు, దొంగ శ్రీను,వాసంశెట్టి జగదీష్, అనిశెట్టి శ్రీనివాస్, రెడ్డి శివాజీ, చొల్లంగి వెంకటరమణ, దంగేటి శ్రీనివాసరావు, వాసంశెట్టి చినబాబు,దొంగ కుమార్‌లతోటుగా ఎస్ ఏ ఎఫ్ యువత పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు జ్ఞాన విజ్ఞానాన్ని పెంచే దేవాలయాలు

- రామచంద్రపురం నియోజకవర్గంలో ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు
- ముఖ్యధితిగా ఆర్డీఓ అఖిల



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణం స్థానిక చెలికాని రామారావు స్మారక భవనంలో జాతీయ గ్రంధాలయల వారోత్సవాలు ఈ నెల 14 నుండి 19 వరుకు జరిగిన సందర్భంగా ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రామచంద్రపురం పట్టణంలో ప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయ అధికారి డి.వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రంధాలయ వారోత్సవాలు ముగింపునకు ఆర్డీఓ అఖిల ముఖ్యధితిగా పాల్గొన్నారు.నిర్వహించారు.ముందుగా వందేమాతరం గీతంతో ప్రారంభించిన తరువాత ఆర్డీఓ అఖిల జ్యోతి ప్రజ్వాల చేశారు. ఈ సందర్భంగా అఖిల మాట్లాడుతూ పత్రాల సేకరణలను నిర్వహించడానికి మొదటి ప్రయత్నాలతో గ్రంథాలయాల చరిత్ర ప్రారంభమైందన్నారు. అలానే దేశం యొక్క సాంస్కృతిక వారసత్వంలో లైబ్రరీల పాత్ర మరియు ప్రభుత్వం,చర్చి లేదా ప్రైవేట్ స్పాన్సర్‌షిప్ పాత్ర, కంప్యూటరైజేషన్, డిజిటలైజేషన్ 1960 సంవత్సరం నుండి ఉద్భవించాయన్నారు. లైబ్రరీ అనేది పుస్తకాలు మరియు సమాచార వనరులను నిల్వ చేసే ప్రదేశం అని,వివిధ ప్రయోజనాల కోసం వాటిని యాక్సెస్ చేయడానికి ప్రజలకు సులభతరం చేస్తారని వివరించారు.లైబ్రరీలు సహాయ కారిగా ఉండటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు.వాటిలో పుస్తకాలు, మ్యాగజైన్‌లు, వార్తాపత్రికలు, డీవీడీలు,మాన్యుస్క్రిప్ట్‌లు ఉన్నాయని మరో మాటలో చెప్పాలంటే, అవి మొత్తం సమాచారాన్ని కలిగి ఉంటాయని తెలిపారు. సమాచార అవసరాన్ని తీర్చడం కోసం పబ్లిక్ లైబ్రరీ అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉంటూ అవి ప్రభుత్వం, పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వ విద్యాలయాలచే నిర్వహించబడతాయని ఆర్డీఓ అఖిల అన్నారు. వయసుతో సంబంధం లేకుండా తమ పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవడానికి మరియు వారి పరిశోధనను విజయవంతం చేయడానికి ఈ లైబ్రరీలను ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. రామచంద్రపురం ప్రధాన గ్రంధాలయ సిబ్బంది పర్యవేక్షణలో పట్టణానికి చెందిన విద్యార్థులతో వివిధ రకాల సృజనాత్మకతలపై పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్డీఓ అఖిల చేతుల మీదగా బహుమతులు మరియు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించెందుకు కృషి చేసిన రామచంద్రపురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తిరుమలరాజు ప్రభాకరవర్మ బహుమతులను, జ్ఞాపకులను అందించడంలో దాతగా ముందుకు వచ్చారు ఈ సందర్భంగా పలువురు చందమామ వాసుని గ్రంధాలయ సిబ్బంది,విద్యార్థులు చిరు సత్కారం ఘనంగా చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాస్, గ్రంధాలయ శాఖ అధికారి డి.అరుణ,లైబ్రరీ అసిస్టెంట్ వనజాక్షి,గరగ ఈశ్వరరావు, పెద్దిరెడ్డి రాము,మున్సిపల్ డిఈ శ్రీకాంత్, కె.రవిబాబు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### దళిత ఉద్యమ నేత

## నారాయణమూర్తి సంస్కరణ సభ

**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** దళిత ఉద్యమ నేత రచయిత మల్కిపురం మాజీ సర్పంచ్ భూపతి నారాయణమూర్తి నాలుగవ సంస్కరణ సభ మలికిపురంలో వారి గృహం దగ్గర జరిగిన కార్యక్రమంలో సభధ్యక్షురాలు మలికిపురం సర్పంచ్ శ్రీమతి గడ్డం రాజ్యలక్ష్మి అధ్యక్షులు వహించగా మానవ హక్కుల వేదిక జనరల్ సెక్రెటరీ ఏడిద రాజేష్ మరియు మాకే రాజేంద్ర



ముఖ్య అతిథులుగా విచ్చేసి భూపతి నారా మూర్తి యొక్క ఉద్యమ స్పూర్తిని తన రచనలను గురించి వివరించడం జరిగింది. మల్కిపురం బహుజన సమన్వయ సమాఖ్య అధ్యక్షుడు గడ్డం తులసి భాస్కరరావు మాట్లాడుతూ మల్కిపురంలో అభివృద్ధికి ఆశయ సాధనకు భూపతి నారా మూర్తి ఒకరని ఆయన సంస్కరణలు ఎప్పటికీ యువత మర్చిపోకుండా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం ఫిలిప్ రాజు గడ్డం పేర్రాజు నల్లి శివకుమార్ తోటే ప్రతాప్ తాడి సహదేవ్ రాపాక మహేష్.పెదపాటి శ్యామ్. తాడి రవీంద్ర గడ్డం బాలరాజు.స్రవంతి లత. భూపతి నారాయణమూర్తి బంధువులు. అభిమానులు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

### మారేడుబాకలో

## అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం

- అయ్యప్పస్వామి ప్రధాన అర్చకులు గురు స్వామి సుబ్రహ్మణ్యం నంబూద్రి
- మేడిశెట్టి సూర్య భాస్కరరావు
- మాండ్రు ప్రసాద్ చౌదరి స్వామి ఆధ్వర్యంలో ఎలమంచిలి కృష్ణమూర్తి శివాచార్య స్వామి నేతృత్వంలో కార్తీక మాసం లక్ష బిల్వర్చన





**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట మారేడుబాక శ్రీ మావుళ్ళమ్మ ఆలయం వద్ద మండపేట ఆలయ ప్రధాన అర్చకులు గురు స్వామి సుబ్రహ్మణ్యం నంబూద్రి ఆధ్వర్యం లో. మేడిశెట్టి సూర్య భాస్కర్ రావు, మాండ్రు ప్రసాద్ చౌదరి స్వామి, మీగడ శ్రీను, వారి నేతృ త్వంలో మారేడుబాకాలో ఎల మంచిలి కృష్ణమూర్తి శివాచార్య స్వామి కార్తీకమాసం లక్ష బిల్వర్చన పడిపూజ, లక్ష పత్రి పూజ కార్యక్రమం నిర్వహించారు. మారేడుబాకలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి మండపేట మారేడుబాక చుట్టు పక్కల అయ్యప్ప స్వామి మాలాధారన ధరించిన స్వామిలు, భక్తులు, పడిపూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో భాగంగా మండ పేట అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం నంబూద్రి శబరిమలై అయ్యప్ప స్వామి దేవస్థానంలో అక్కడ నిర్వహించే పూజ కార్యక్రమాలు పడిపూజ ఏ విధంగా పడిపూజ జరుగుతుందో అదేవిధంగా మారేడుబాకా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించిన మధు నంబుద్రి గురు స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పడిపూజ కార్యక్ర మాన్ని చూసేందుకు స్వామిలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నార. పడిపూజ కార్యక్రమం అనంతరం స్వాములకు భక్తులకు,ఎలమంచిలి కృష్ణమూర్తి శివాచార్య స్వామి కమిటీ సభ్యులు నేతృత్వంలో భక్తులకు వడి కార్యక్రమం నిర్వహించారు.

## పసుపు పీతల హేచరీ స్థాపనకు ప్రతిపాదన

### ప్రాంతాన్ని పరిపాలించిన జిల్లా కలెక్టర్ అర్ మహేష్‌కుమార్





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పసుపు పీతల హేచరీ స్థాపనకు ప్రతిపాదించిన చిరయానం ప్రాంతాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పరిశీలించి మత్స్యకా రుల ద్వారా పసుపు పీతల హేచరీ స్థాపన మూలంగా కలిగే లబ్ధిని గూర్చి ఆరా తీశారు ఈ సందర్భంగా ఆయన పసుపు పీతల పెంపకం మత్స్యకారులతో సంప్ర దింపులు జరిపి పసుపు పీతల హేచరీకి అనుగు ణంగా భౌగోళిక స్థితిగ తులు స్థానికంగా ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమిళనాడులో పసుపు పీతల హేచరీ నుండి పీతల సీడును రవాణా చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని 50 శాతం పీతల సీడు సుమారు 1300 కిలోమీ టర్ల రవాణా మూలంగా చనిపోతున్నాయని వారు తెలిపారు. సుమారు రెండు కోట్ల 75 లక్షలతో హేచరీ ని స్థాపించడం ఈ ప్రాంత మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం చేకూరనున్నదన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ టీ డోలాశంకర్ బృందం ఇప్పటికి ఈ ప్రాంతాన్ని సందర్శించి అనుకూ లమైన పరిస్థితులు ఉన్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. త్వరలో హేచరీ స్థాపనకు కార్యాచరణను రూపొం దించి ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని కమిషనర్ తెలిపారన్నా రు ఈ కార్యక్ర మంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాసరా వు తాసిల్దార్ పి సునీల్ కుమార్ ఎఫ్ డి ఓ సి హెచ్ గోపాలకృష్ణ గ్రామ మధ్య సహాయ కులు లోవరాజు బాలయోగి తదితరులు పాల్గొన్నారు.


### రాష్ట్ర మాల కార్పొరేషన్ మెంబర్‌గా నియమితులైన చెల్లి అశోక్‌కి

## మున్సిపల్ కమిషనర్ పి.రవివర్మ ఘనసన్మానం



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** ముమ్మిడివరం పల్లెపాలెం సెంటర్లో ఉన్న చెల్లి అశోక్ ఇంటిదగ్గర ఈరోజు ముమ్మిడివరం మున్సిపల్ కమిషనర్ పి.రవివర్మ చెల్లి అశోక్‌ని కలిసి ఆయనకు సాలువా కప్పి, పూల గుచ్చాలతో అభినందించారు. కాకినాడ స్మార్ట్ సిటీ సిడిఓ గెడ్డం సాల్మన్ చక్రవర్తి అశోక్‌కి శాలువా కప్పి, పుష్ప గుచ్చాలతో అభినం దించారు. ముమ్మిడివరం మున్సిపల్ కమిషనర్ రవి వర్మ మాట్లాడుతూ అశోక్‌కి రాష్ట్ర మాల కార్పొరేషన్ మెంబర్ ఇవ్వడం చాలా ఆనందకర మని ఇంకా ఎన్నో ఉన్నత పదవులు రావాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ సిబ్బంది, భాస్కర్, మేనేజర్, పెట్ట శివ, ఇరిగేషన్ రిటైర్డ్ డి.ఈ.గడ్డం ఏసుదాసు, రాజు, జనసేన మండల అధ్యక్షులు మోకా బాల ప్రసాద్, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, ప్రసాద్‌రావు, గడ్డం బుజ్జి,బొంతు శ్రీరాము లు, కమిడి గంగాధర్, పశ్చిమాల భగవాన్ దాసు, గోనిమడతల రాజా, రాగుర్తి సత్తిబాబు, దోనుపాటి విద్యాసాగర్, మొదలగు వారు పాల్గొన్నారు.

## లా విద్యార్థిని అత్యాచార ఘటనపై నిపుణుల కమిటీ వేయాలి




**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానికంగా గాజువాకకు చెందిన లా విద్యార్థిని అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షిం చడంతో పాటు బాధితురాలికి న్యాయం చేయా లని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఐద్వా జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ సంఘాల ఆధ్వ ర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ మహిళలపై ఆకృత్యాలకు అంతులేకుండా పోయిందని అన్నారు. యువతి ని మోసం చేయడంతో పాటు లైంగి కంగా హింసించే పనిలో భాగస్వాములను చేశాడని అన్నారు. వీరి బారి నుండి బయటపడే మార్గం లేక విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ వలసి వచ్చిందన్నారు. నిందితులు వంశీ, ఆనంద్, జగదీశ్, రాజేష్‌ల పైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంఘటన పైన నిపుణుల కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమానికి ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, జిల్లా కార్యదర్శి సత్యవతి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాయుడు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, సంతోష్ నాయకత్వం వహించారు. మహిళలు, విద్యార్థినీలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రోడ్డుపైన మానవహారం నిర్వహిం చారు.

## పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

- (ది పియంపి అసోసియేషన్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తీక మాస వనసమారాధన
- క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

**మండపే టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పియంపి అసోసియేషన్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మండపేట గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించే పి ఎంపి ల సేవలు అభినందనీయమని కాకినాడకు చెందిన అరుణ హాస్పిటల్ వైద్యనిపుణులు జనరల్ సర్జన్ డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు పేర్కొన్నారు.కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పియంపి అసోసియేషన్) జిల్లా శాఖ ఆద్వర్యంలో గురువారం కార్తీక మాస వన సమారాధన కార్యక్ర మం నిర్వహించారు. మండపేట సమీపంలో నేలటూరు రోడ్డులో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం లో జిల్లా పి ఎంపి అధ్యక్షులు కోన సత్యనారాయణ అధ్యక్షతన కార్తీక వనసమారాధన, క్యాన్సర్ పై అవగాహన సదస్సు జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడకు చెందిన అరుణ హాస్పిటల్ వైద్యనిపుణులు జనరల్ సర్జన్ డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు, గైనకాలజిస్ట్ డాక్టర్ హిమ బిందు, న్యూరో సర్జన్ డాక్టర్ రాధాగోపీ కృష్ణలు విచ్చేసి కేన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. విశిష్ట అతిదు లుగా విచ్చేసిన పిఎంపి అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పిఎం పీ కార్యదర్శి వీబీటీ రాజులు మాట్లాడు తూ శివ, కేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసంలో ఇలా కలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి పీఎంపీ ఎప్పటికప్పుడు వైద్య విధానాలపై అవగాహన పెంచుకుని వైద్య సేవలందించాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ఉపాధ్యక్షులు తోరాటి ప్రబాకరరావు మాట్లాడుతూ సంఘ కార్యక్రమాలు గురిం చి వివరించారు.



ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బళ్లా శ్రీనివాసరావు, కాకినాడజిల్లా అధ్యక్షులు కెవిస్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నౌడు వెంకట రమణ, జిల్లా ప్రదాన కార్యదర్శి సూరంపూడి వీరబద్ద్రావు, గౌరవ అధ్యక్షులు బల్లా వెంకటరవణ, కోశాదికారి మట్టా వీరబాబు, మండల ప్రదానకార్యదర్శి ఇరవాడ రవికుమార్, కోశాదికారి వానపల్లి కనకరాజు, పొన్నాడ శ్రీనివాస్, వివిధ మండల అధ్యక్ష,కార్యదర్శి,కోశాధికారులు నూట అరవై అయిదు మంది పియంపిలు పాల్గొన్నారు. అనంతరం వైద్యులను,సంఘ జాతీయ, రాష్ట్ర నాయకులను సభ్యులు ఘనంగా సత్కరించారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ ఇరువురికి జైలు, ముగ్గురికి జరిమానా

## - ఎస్సై లక్ష్మీకాంతం

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ ఇరువురికి ప్రత్తిపాడు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కాటం భాను వారం రోజులు జైలు శిక్ష విధించారని ఎస్సై ఎస్.లక్ష్మీకాంతం మీడియాకి తెలిపారు.అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ మరో ముగ్గురికి ఒక్కొక్కరికి 10000 రూపాయలు జరిమానా విధించారని ఆమె తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగే వారికి,మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారికి ఇది ఒక హెచ్చరిక అని, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎస్.లక్ష్మీకాంతం తెలిపారు.



# సమాజ సేవ చేయడం ద్వారా సమాజంలో వారికి ప్రత్యేక గుర్తింపు

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజ సేవ చేయడం ద్వారా సమాజం లో వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మండలంలోని ఎర్రవరం గ్రామంలో ఉన్న శ్రీ సూర్య విద్యాసంస్థల అధినేత కొలుమళ్ల వీర వెంకట సత్యనారాయణ (వీరబాబు) పిలుపునిచ్చారు. ఇటీవల శ్రీ శివానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో కెవివి. సత్యనారాయణను విద్య వినయ సంపన్న బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తరకంచి సర్పంచ్ మంతిన వెంకటరమణ, ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్ర బత్తుల గోవింద నాయుడులు వీరబాబును ఆయన కార్యాలయంలొ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వీరబాబును ఆదర్శంగా తీసుకుని సమాజ సేవ చేయాలన్నారు. వీరబాబు మాట్లాడుతూ సమాజానికి ఉత్తమ విద్యావంతులను అందించాలని ఉద్దేశంతో విద్యాసంస్థల స్థాపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.



### సత్య దీక్ష ప్రచారకర్త కృష్ణబాబు ఆధ్వర్యంలో

# పలు గ్రామాల్లో గ్రామోత్సవం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రత్తిపాడు మండలం ధర్మవరం, ఏలూరు, ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి,కిర్లంపూడి మండలం జగపతినగరం, సింహాద్రిపురం గ్రామాల్లో సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు, బిజెపి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు ఆధ్వర్యంలో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్య స్వాములు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యదేవుని సంకీర్తనలతో గ్రామోత్సవంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. అలాగే సత్యదీక్ష విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసిన ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబుని సత్యస్వాములు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నల్లమల్లి కృష్ణబాబు మాట్లాడుతూ నవంబర్ 22వ తేదీన అన్నవరం రత్నగిరి కొండపై స్వామి వారి మాలాధారణ చేసిన భక్తులకి ఉచితంగా సత్యనారాయణ మూర్తి వ్రత పూజ, అనంతరం పడిపూజ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. నవంబర్ 23వ తేదీ మాల వితరణ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ గంగాపార్వతి,దాడిశెట్టి శేషగిరి, కంద నారాయణరావు, నానపల్లి కృష్ణ,మద్దాల దేవి తదితరులు పాల్గొన్నారు

# అజరామరం మహారాణి బుచ్చి సీతయ్యమ్మ అన్నదానం ...!

## నేడు బుచ్చి సీతయ్యమ్మ 189 వర్ధంతి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నిరుపేద ప్రజల పెన్నిధి, అన్నార్తుల సన్నిధి, పెద్దాపురం రాజ సంస్థానం రాజా వత్సవాయ రాయ జగపతి మహారాణి బుచ్చి సీతయ్యమ్మ 189 వ వర్ధంతి కార్యక్రమం పెద్దాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో గురువారం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగ నున్నది. మహారాణి జనన తేదిని చరిత్రలో లిఖించి లేదు. తేదీ అందుబాటులో లేదు గనుక ఆమె వర్ధంతి దినాన్నే జయంతి దినం అన్నంత వైభవోపేతంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంంఖవరం మండలం కత్తిపూడిలో మహారాణి బుచ్చి సీతయ్యమ్మ ధర్మసత్రంలో కూడా బుచ్చి సీతయ్యమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఆమె దాన సేవా చరిత్రను వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకోవడం చర్విత చర్వణం.



**పెద్దాపురం రాజ్యం ఆరంభం**

పెద్దాపురం పట్టణాన్ని క్షత్రియ వంశస్తులైన రాజా వత్సవాయ పెద పాత్రుడు మహారాజు నిర్మించాడు. ఈ పట్టణాన్ని ఈ వంశం సుమారు 300 సంవత్సరాల పాటు పాలించింది. ఈ వంశ పారంపర్య పాలనలో 1785 నాటికి పెద్దాపురం రాజ్యం అటు తోటపల్లి నుంచి ఇటు నగరం వరకు మొత్తం 585 గ్రామాలు, పట్టణాలతో విరాజిల్లింది. ఈ రాజ కుటుంబం పరంపర రాజా వత్సవాయ చతుర్భుజ తిమ్మ జగపతి బహదూర్ తో ప్రారంభమైంది. ఈ రాజు 1555 నుంచి 1607 వరకూ పరిపాలించాడు. పెద్దాపురం కోటను ఈయన హయాంలోనే నిర్మించాడు. ఈయన తరువాత, ఆయన కుమారుడు రాయ జగపతి, తరువాత ఇతని కుమారులు తిమ్మ జగపతి, బలభద్ర జగపతి పరిపాలించారు. తర్వాత పెద్దాపురం సంస్థానాన్ని 1797 నుండి 1804 వరకూ రాజా వత్సవాయ రాయ జగపతి మహారాజు పరిపాలించి మరణించారు. తరువాత ఆయన ముగ్గురు భార్యలైన లక్ష్మీ నరసయమ్మ, బుచ్చిసీతయమ్మ, బుచ్చి బంగారమ్మలు పెద్దాపురం సంస్థానాన్ని ఒకరి తరువాత ఒకరు పరిపాలించారు.

**బీదల సేవలోనే తరించిన బుచ్చిసీతయ్యమ్మ ...**

1926లో రాజ్య అధికారాన్ని చేపట్టిన మహారాణి బుచ్చి సీతయ్యమ్మ 1835 వరకు పాలించింది. ఈమె తన పరిపాలనా కాలంలో ఎన్నో పాలనా సంస్కరణలను చేపట్టారు. ధార్మిక, సేవా కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేసారు. ఆమె రాజ్యాధికారాన్ని చేపట్టిన రెండేళ్ళ వ్యవధిలోనే 1928 లో పెద్దాపురం పెద్ద జమిందారు అమ్మన్నకు స్థానికంగా ఉన్న ఇంటిని స్వాధీనం చేసుకుని, దాన్ని పేదల సత్రంగా మలచింది. ఆ వెను వెంటనే తుని నియోజకవర్గం తొండంగి మండలంలోని ఒంటిమామిడిలో మరొక సత్రాన్ని నిర్మించారు. అనంతరం ఈ సత్రాన్ని పూర్వపు తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడికి మార్చారు. అంతటి మహోన్నత ఆదర్శమూర్తి, వధాన్యురాలు రాణి బుచ్చి సీతయ్యమ్మ 1835 లో నవంబరు 22 న మరణించారు. దీంతో189 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పెద్దాపురం, కత్తిపూడి ధర్మ సత్రాల్లో ఈ వదాన్యురాలు మహారాణి బుచ్చి సీతయమ్మ వర్ధంతిని ఏటేటా అత్యంత వైభవంగా నిర్వహించే సత్సంప్రదాయం నిరాఘాటంగా కొనసాగుతోంది. వర్ధంతి సభ అనంతరం నిరుపేదలకు వస్త్ర, అన్నదానాలు చేస్తారు.

### కొత్తపేట అభివృద్ధి

# చిత్తశుద్ధితో పాటు పట్టు కలిగి ఉండాలి

## సత్యానందరావుతోనే సాధ్యమా?



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేటలో కౌశికను, చెరువులను పార్కులుగా తీర్చి దిద్దాలి. రెవెన్యూ భవనాలు నిర్మించాలి కొత్తపేట అభివృద్ధి జరగాలంటే అది సత్యానంద రావుతోనే సాధ్యమని కొత్తపేటలో ఏ మూల చూసినా ఆయన చేసిన అభివృద్ధి చెపుతుంది. బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ప్రభుత్వ ఆసుపత్రి, డిగ్రీ కాలేజీ భవనాలు కోర్టు టీటీడీ కల్యాణ మండపం, మండల పరిషత్ కార్యాలయం, పోస్ట్ ఆఫీస్ అనేక ప్రభుత్వ ఆఫీసుల శాశ్వత బిల్డింగ్స్ నిర్మాణాలు కాలువలపై అనేక వంతెనలు, రోడ్లు డ్రైనేజీ లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక శాశ్వత పనులు సత్యానందరావు హయాంలోనే జరిగాయి. ఆయన ఓడిపోయిన సమయంలో అభివృద్ధి కుంటిపడిందనే చెప్పాలి. గత ప్రభుత్వ పాలనలో కొత్తపేటలో జరిగిన అభివృద్ధి చేతి వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు అంతగా కొత్తపేట అభివృద్ధిని గాలికి వదిలేశారు కొత్తపేట కౌశిక పాయను సుందరవదనంగా తీర్చిదిద్దాలని ఆనాడే బండారు సంకల్పించారు. అందులో భాగంగా కొత్తపేటలో సుమారు కోటి రూపాయలు పైబడి పనులు చేపట్టడం జరిగింది.ఎన్నో ఏళ్లుగా ప్రారంభానికి నోచుకోని కైలాస భూమిని 40 లక్షల రూపాయల నిధులుతో మౌలిక వసతులు కల్పించి త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు.గతంలో కూడా ఈ కైలాస భూమికి ఎక్కువ నిధులు సత్యానందరావు ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలియజేస్తున్నారు.అభివృద్ధిపై చిత్తశుద్ధితో పాటు పట్టు కలిగి ఉండాలి.ఈ రెండు సత్యానందరావు కలిగి ఉండడం వలన అభివృద్ధి నల్లేరు మీద నడకలా సాగుతోంది.బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా కొత్తపేట నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛలు తీరుతాయని ఆశిద్దాం. గుబ్బల మూర్తి టిడిపి నాయకులు.

# 22, 23 తేదీల్లో గిరిజన కమిషన్ సభ్యుడి పర్యటన

## - గిరిజన సమస్యలపై వడిత్య శంకర్ నాయక్ దృష్టి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ ఈ నెల 22, 23 తేదీల్లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని వివిధ గ్రామాల్లో పర్యటించ నున్నట్లు జిల్లా ముఖ్య పరిపాలనా అధికారి షన్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ 22 వ తేదీ ఉదయం 7.30 గంటలకు కాకినాడ నుంచి బయలుదేరి శంఖవరం మండలం అనుమర్తి గ్రామానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారు. అక్కడ గిరిజన ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటారు. తర్వాత ఇదే మండలం అవెల్తి గిరిజన గ్రామం చేరుకుని ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటారు. మధ్యాహ్నం భోజన విరామం తర్వాత అక్కడ నుండి ఈ మండలంలోని ఓంద్రేగుల గ్రామం చేరుకునీ వారి సమస్యల గురించి తెలుసుకుంటారు. తర్వాత సాయంత్రం 4 గంటలకు బయలుదేరి కాకినాడలోని జెఎన్టియు గెస్ట్ హౌస్‌కి రాత్రి 7 గంటలకు చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేసి, 23వ తేదీ ఉదయం 7 గంటలకు బయలుదేరి రౌతులపూడి మండలం పెద్దూరు గిరిజన గ్రామానికి వెళ్లి అక్కడ గిరిజనులతో మమేకం అవుతారు. అక్కడ నుండి బయలుదేరి గిన్నెలారం గ్రామానికి చేరుకొని అక్కడ గిరిజనులతో సమవే శమై సమస్యలను తెలుసుకుంటారు. అక్కడే భోజన విరామం తర్వాత 2 గంటలకు తిరిగి బయలుదేరి సాయంత్రం 4 గంటలకు జేఎన్టీ యూ అతిథి గృహానికి చేరుకుని 6 గంటల వర కూ వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహిస్తారు. గిరిజనుల వివిధ సమస్యలపై చర్చలు, సమీక్షను నిర్వహించి రాత్రి 10 గంటలకు విజయవాడ చేరుకుంటారని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆ ప్రకటనలో వెల్లడించారు.

# హౌస్ హెూల్డ్ జియో లొకేషన్ టాగింగ్ సర్వే తప్పనిసరి

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో, కూనవరం గ్రామంలో హౌస్ హెూల్డ్ జియో లొకేషన్ టాగింగ్ సర్వే గ్రామపంచాయతీ సెక్రటరీ సురేష్, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఇంటింటికి వచ్చి సర్వే చేస్తున్నారు. సచివాలయం సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్ వేణు మాట్లాడుతూ హౌస్ హెూల్డ్ జియో లొకేషన్ టాగింగ్ సర్వే తప్పనిసరిగా చేయించుకోవాలి తెలిపారు. కుటుంబంలోని ఉన్నవారిని టాగ్ చేయబడుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సురేష్, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వేణు పాల్గొన్నారు.

### నవజాత శిశు సంరక్షణపై

# అవగాహన సదస్సు





**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నవజాత శిశువు సంరక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నవజాత శిశువు సంరక్షణ వారోత్సవలు 15 నుండి 21 వరకు జరిగింది. గురువారం కార్యక్రమంలో నవజాత శిశు కేంద్రం డాక్టర్ హర్ష, డాక్టర్ ధర్మ తేజ శిశు భద్రత , నాణ్యత ,పోషణ "సంరక్షణ: ప్రతి నవజాత శిశువు, ప్రకాశవంతమైన హక్కు" గురించి వివరించారు ఏయన్ సి (యాంటెనాటల్ కేర్) వార్డు పి ఎం సి ఏ (ప్రసవానంతర సంరక్షణ) వార్డు ఎస్ ఎన్ సి యు(ప్రత్యేక నవజాత సంరక్షణ యూనిట్) ఉన్న తల్లి బిడ్డలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి తల్లి సంరక్షకుడు నవజాత శిశువు సంరక్షణ గురించి సమగ్ర సమాచారాన్ని అందుకున్నారు, ఈ సంవత్సరం భద్రత, నాణ్యత మరియు పోషణ సంరక్షణ థీమ్‌తో సమలేఖనం చేయబడింది. నవజాత శిశువులు, వారి సంరక్షకుల ప్రత్యేక అవసరాలను తీర్చే అధిక-నాణ్యత, ప్రభావవంతమైన సిసిపి సెషన్‌లను నిర్ధారించడంలో మీ నిబద్ధతను మేము విశ్వసిస్తున్నాము. నవజాత శిశువు సంరక్షణ వారాన్ని ప్రతి కుటుంబానికి విలువైన, ప్రభావవంతమైన అనుభవంగా మార్చడానికి మనం కలిసి పని చేద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవి కోటిరెడ్డి డాక్టర్. హర్ష, పిడేట్రిషియన్, డాక్టర్ శశికళ, గైనకాలజిస్ట్, డాక్టర్ ధర్మ తేజ ఎస్ఎన్‌సియు మెడికల్ ఆఫీసర్, కుమారి హెడ్ నర్సు గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శంఖవరం కస్తూర్బాగాంధీ విద్యాలయ నిర్వహణ బహు భేష్..!

## - 23 పాఠశాలల సర్వేలో ప్రతికూలం కానిది ఇదొక్కటే
## - యూనిసెఫ్ బృందం ప్రత్యేక సర్వే తేల్చిన నిజం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పాఠశాలలు, వసతి గృహాల నిర్వహణలో అడపా దడపా ఏవేవో కొన్ని లోపాలు, ప్రతికూల విషయాలు ఉండనే ఉంటాయి. అటువంటిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ సమన్వయంతో సాక్షాత్తూ యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్ ఎమర్జెన్సీ ఫండ్ (యునిసెఫ్ - న్యూయార్క్) సంస్థ ప్రతినిధితో కూడిన ఓ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన ఓ ప్రత్యేక సర్వేలో ఏ లోపం కనిపించకపోవడం మెచ్చదగిన విషయమే. ఇప్పటికే దాదాపు 23 విద్యా సంస్థల్లో సర్వే చేసిన సదరు బృందం మిగతా పాఠశాలలు అన్నిటిలోనూ ఒకే ఒక్క బడి భిన్నంగా అంతా బహు బాగా భేషుగ్గా ఉందని కితాబు ఇవ్వడం ఆ బడికి ఒకింత ధృవీకరణ పత్రం లాంటి విశేష మిది. ఆ విశేషాన్ని సొంతం చేసుకున్నది కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన శంఖవరంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం. ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల సముదాయమైన ఈ విద్యాలయాన్ని యూనిసెఫ్ హెల్త్ న్యూట్రిషన్ అడోలసెంట్ డైటరీ బిహేవియర్ కన్సల్టెంట్ జి.నరసింగరావు నేతృత్వంలో స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి (ఎస్ఎఎస్ఎస్ - సామర్లకోట) సమన్వయకర్తలు వి.పూజ, కె.అనిల్ కుమార్ బృందం గురువారం మధ్యాహ్నం భోజన సమయంలో ఆకస్మికంగా సందర్శించింది. బృందం వచ్చీ రావడంతోనే నేరుగా ఆహారం పదార్థాల స్టోర్ రూం, వంటి గది, భోజనశాల, పాఠశాల, మరుగుదొడ్లు, స్నానపు, వసతి గదులు, వాతావరణం తదితర విషయాలు అన్నింటినీ స్వయంగా పరిశీలించింది. విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భోజన సదుపాయం, బయటి జంక్ ఫుడ్ తింటున్నారా, లేదా? చివరకు యుక్త వయసు బాలికలకు నెలవారీ అందించే నేపీ పేడ్స్ పంపిణీ, వినియోగం, తరగతికి ఇద్దరు చొప్పున విద్యార్థుల చొప్పున విడివిడిగా సర్వే చేసారు. 2019 సంవత్సరపు మెనూ ధరలనే నేటికీ అమలు చేస్తున్నారని, బడ్జెట్టును పెంచాలని కోరారు. నేపీ పేడ్స్‌ను కాల్చే యంత్రం చిన్నదని, రోజు మొత్తం మీద ఐదు సార్లు కాల్చాల్సి వస్తోందని, పెద్ద యంత్రం కావాలని కోరారు. నూతనంగా నిర్మించిన భవనంలోకి పాములు, కోతులు వస్తున్నాయని, ప్రహరీ గోడను నిర్మించాలని కోరారు. తనిఖీ, సర్వే అనంతరం బృందం **"విశ్వం వాయిస్"** విలేఖరి జక్కల నాగసత్యనారాయణకు చరవాణీలో వివరాలను వెల్లడించింది. మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్వే బృందం విద్యా సంస్థను సక్రమంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ బీరా బాలమణి కుమారి అంకితం భావంతో కూడిన విధి నిర్వహణతోపాటు అన్ని విషయాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసింది.

### ఇల్లు అగ్నికి ఆహుతి అయి

# నిరాశ్రాయులు అయిన కుటుంబానికి ఎమ్మెల్యే దంపతుల వితరణ



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, కూనవరం మండలం చూచిరేవులగూడెం గ్రామంలో బుధవారం రాత్రి తెల్లం ముత్తయ్య అనే గ్రామస్తుని ఇల్లు అగ్నికి ఆహుతి అయి నిరాశ్రయులైన కుటుంబానికి రంపచోడవరం ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి,భాస్కర్ గారు దంపతులు బాధితులకు 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. బాధితులకు ఇళ్ళు కట్టించే బాధ్యత తీసుకుంటానని, అధైర్య పడవద్దు అని బాధితులకు హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం నిరోష, గడ్డిపాటి ప్రసాద్, నోముల సత్యనారాయణ, గడేసుల రంజిత్ కుమార్, సాయిలి రాజేష్, నలజాల శ్రీకాంత్, చింతం సాయి కిరణ్, దగ్గుబల్లి వినోద్, శ్రీను, సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఏడుగురాళ్ళపల్లి ప్రాథమిక

# ఆరోగ్య కేంద్రంను సందర్శించిన చింతూరు ఐటిడిఏ పీఓ



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు ల్యాబ్ టెస్ట్ లో చేస్తున్న టెస్ట్‌లు గురించి కూలంకషంగా ఐటిడిఏ పీఓ తెలుసుకొని వారి పర్యవేక్షణ లో మలేరియా సోకిన పాపకి టెస్ట్ చేయించి పాప యొక్క టెస్ట్ రిజల్ట్ ను పీఓ ఐటిడిఏ స్వయంగా పిహెచ్ సి ల్యాబ్ నందు ఉన్న మైక్రో టెలిస్కోప్ ద్వారా పరీక్షించి పాప రిజల్ట్స్ తెలుసుకోవడం జరిగినది. తదుపరి మెడికల్ ఆఫీసర్ తో ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్స్ మరియు రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాజు, అసిస్టెంట్ మలేరియా అధికారి, ప్రసన్న, మెడికల్ ఆఫీసర్ పల్లి, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# వంగలపూడి ఇసుక ర్యాంపులు రద్దు చేస్తూ ఉత్తర్వులు

**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి సీతానగరం మండలం వంగలపూడి ఇసుక ర్యాంపు నవంబర్ 11 2024 నుంచి మే 10 2025 వరకూ రీచ్ వద్ద లావాదేవీల విషయంలో ఇచ్చినటి వంటి అనుమతులు తక్షణం రద్దు చెయ్యడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు.బుధవారం వంగలపూడి ఇసుక రిచ్ పాయింట్ ను ఆర్డీవో, మైన్స్ అధికారి తో కలిసి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి చిన్న రాముడు మాట్లాడుతూ, ప్రభుత్వము త్రవ్వకం చార్జీలు కొరకు నిర్దేశించిన ఓపెన్ రిచ్ పాయింట్ వద్ద టన్ను ఇసుక ధర వంగలపూడి -1 రూ. 67.59 , వంగలపూడి -2 రూ.70.19 లుగా నిర్ణయంను ఉల్లంఘిస్తూ, రు.200, రూ.300, రూ.400, రు.500 వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన నిమిత్తం రావడం జరిగిందన్నారు. వాస్తవ పరిస్థితిని పరిశీలన చేసి, తక్షణం రద్దు చేసినట్లు తెలిపారు. త్వరలో మరియొక ఏజెన్సీ గుర్తించి ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్, ఎడ్ల బండి ద్వారా ఇసుక రవాణా వ్యవస్థ కొనసాగిస్తామని జెసి చిన్న రాముడు స్పష్టం చేశారు.



### వైసీపీ ప్రభుత్వం పెంచి పోషించిన

# బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లు

**వాటిని కఠినంగా అణచివేయాలి... వారు భయపడేలా చట్టాలు ఉండాలి**

**అసెంబ్లీలో హెూం మంత్రితో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం పెంచి పోషించిన బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ లను కఠినంగా అణచివేయాలని,వారంతా భయపడే విధంగా చట్టాలు చేయాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెూం మంత్రి వంగలపూడి అనిత ను కోరారు.గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ ప్రేరేపిత బ్లేడ్,గంజాయి బ్యాచ్ లు గత ఐదేళ్ళుగా రెచ్చిపోయాయని,అంతకు ముందు 2014-2019 వరకు ఈ పేర్లు ఎక్కడా వినలేదన్నారు. 2019 నుంచి2024 వరకు నాటి సీఎం జగన్ దీనిపై ఒక్క మాట మాట్లాడలేదని అసలు పట్టించుకోలేదని,ఆనాటి హెూం మంత్రి ఒక్కసారి కూడా సమీక్షించలేదని విమర్శించారు ఈబ్లేడ్, గంజాయి బ్యాచ్ ల మూలాలు మా రాజమండ్రి లో ఉన్నాయని, అప్పటి వైసీపీ ఎంపీ,ఆ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ స్థానంలో ఉన్న అగ్రనాయకత్వం దీన్ని ప్రోత్సహించిందని ఆరోపించారు.ఈ బ్యాచ్ లు కారణంగా మహిళలు భయపడేవారన్నారు.జగన్ వల్ల తాము అక్రమంగా 11 రోజులపాటు రాజమండ్రి జైలులో ఉన్నప్పుడు అక్కడ గంజాయి వ్యాపారులు,రవాణా చేసేవారు, సరఫరదారుల మధ్య ఉన్న సంబంధాలు తెలిశాయన్నారు. ద్వారంపూడి విక్రమరెడ్డి అనే వ్యక్తి తెలంగాణలో పెద్ద మొత్తంలో గంజాయితో దొరకడం సంచలనం కలిగించిందన్నారు.తాను ఎమ్మెల్యే అయిన తర్వాత మహిళలు,ప్రజల్లో భరోసా కల్పించేందుకు పోలీసుల సహకారంతో 'మీ భద్రత మా బాధ్యత' కార్యక్రమం పేరుతో 14 సమావేశాలు నిర్వహించి 20 వేలమంది మహిళలు పాల్గొనేలా చేశామని సభ దృష్టికి తీసుకెళ్లారు.దీనిద్వారా 50 మందిపై గంజాయి కేసులు, నలుగురిపై రౌడీ షీట్ నమోదు చేశారని ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లు భయపడే విధంగా కఠినంగా వ్యవహరించడంతో పాటు వారికి కఠిన శిక్షలు పడేలా చట్టం చేయాలని,అప్పుడే రాష్ట్రంలో ఈ బ్యాచ్ లను పూర్తిగా అరికట్టగలమని అన్నారు.

### శ్రీ హర్షవర్ధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు

# ఘనంగా తీమ్స్ ఫో కార్యక్రమం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా :** సీతానగరం మండలంలో గురువారం రఘుదేవపురం గ్రామం నందు శ్రీ హర్షవర్ధన ఇంగ్లీష్ మీడి యం స్కూల్ నందు ప్రిన్సిపాల్,డైరెక్టర్ బోను కన్నబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించ బడింది. ఈ తీమ్స్ ఫో కార్యక్రమాన్ని శ్రీ హర్షవర్ధన స్కూల్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ అకాడమీ ఇన్చార్జ్ సుగుణ ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కన్నబాబు మాట్లాడుతూ తీమ్స్ ఫో కార్యక్రమంలో నర్సరీ నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు 450 మంది పాల్గొన్నారని అన్నారు. తీమ్స్ ఫో కార్యక్రమంలో విద్యా ర్థులు ఈ సంవత్సరంలో ఇప్పటి వరకూ నేర్చుకున్న విద్యను చిత్రపటాల రూపంలో తల్లిదండ్రులకు ఇంగ్లీషులో వివరించడం జరిగిందని అన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, విద్యార్థులు ధైర్యంగా ఇంగ్లీషులో మాట్లాడే విధానంపై పూర్తి స్థాయిలో మా స్కూల్ నందు ఉపాధ్యాయులు విద్యాబోధనను అందించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు నేర్చుకున్న పాఠాలను వారు అర్థం చేసుకొని పటాల ద్వారా ధైర్యంగా చెప్పడం వలన పరీక్షల్లో వారు సులభతరంగా ఎగ్జామ్స్ రాయగలుగు తారని తెలియజేశారు. మా స్కూల్ నందు చదివిన విద్యార్థులు ఇప్పటికే ఉద్యోగ అవకా శాలు సాధించి విదేశాల్లో,పెద్ద పెద్ద కంపెనీ లలో స్థిరపడి అటు తల్లిదం డ్రులకు ఇటు స్కూలుకి మంచి పేరు తెచ్చిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షవర్ధన స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రీ-సర్వే భూ సమస్యల పరిష్కార

# వేదికలో 1,172 ఫిర్యాదులు

**తాసిల్దార్ సుస్వాగతం**



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వం రీ-సర్వే భూ సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మక చేపట్టిన రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం జగన్నాధపురం రెవిన్యూ సదస్సుతో పూర్తి అయ్యాయని తాసిల్దార్ సుస్వాగతం తెలిపారు. గురువారం జగన్నాధపురంలో నిర్వహించిన రీ-సర్వే సదస్సులో రైతుల నుండి 24 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సుస్వాగతం మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ ఆధ్వర్యంలో 16 గ్రామాల్లో రీ-సర్వే భూ సమస్యల పరిష్కార సదస్సులు నిర్వహించామన్నారు. రీ-సర్వేకు సంబంధించి 878 సమస్యలు, రెవెన్యూకు సంబంధించి 294 సమస్యలు వివిధ గ్రామాలకు సంబంధించి రెవెన్యూ సదస్సుల ద్వారా 1,172 వినతులు వచ్చాయన్నారు. వీటన్నిటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రీ-సర్వే డిప్యూటీ తాసిల్దార్ అంబటి రజిని, ఇంచార్జ్ సర్వేర్ సుల్తాన్ ఖాన్, వీఆర్వో నాగలక్ష్మి, సర్వేయర్ కప్పల అఖిల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బొమ్మూరు పోలీస్ స్టేషన్‌ను

# తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి..వారి సమస్యలను పరిష్కరించాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ నిర్వహించాలి**

**సైబర్ నేరాలు, మహిళా భద్రత, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి : జిల్లా ఎస్పీ డి. నరసింహకిషోర్**







**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లాలోని బొమ్మూరు పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్టేషన్ లోని వివిధ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషనుని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయాన్ని రికార్డుల యందు జాగ్రత్తగా నమోదు చేయాలని, పోలీస్ స్టేషనుకు వచ్చే వారితో మర్యాద పూర్వకంగా మాట్లాడి, వారి సమస్యలను పరి ష్కరించాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హెూటల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని,అదే విధంగా రాత్రి మరియు పగలు బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా రౌడీ షీటర్ల కదలికలు కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచనలు ఇచ్చినారు. పోలీసు స్టేషన్ సిబ్బంది కి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్య లను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించొద్దని ధర్నా



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రి పెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించొద్దు, విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి టి.మధు మాట్లాడారు. ప్రజల పాలిట ఉరితాళ్లుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముందుగా పలు జిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాలకు ప్రి పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించారని, ప్రస్తుతం చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని తెలిపారు. కనీసం విద్యుత్ వినియోగదారుల అనుమతిలేకుండా షాప్స్, నివాస గహాలకు మీటర్లు బింగించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. జిల్లాలో ఎక్కడ స్మార్ట్‌మీటర్లు బిగించినా ప్రజలందరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయని గుర్తు చేశారు. నాడు మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చివారే నేడు మీటర్లు బిగిస్తుండం ప్రజలను మోసం చేయడమే అవుతుందన్నారు. అదాని, షిర్డీ సాయి సంస్థలతో కుమ్మక్కయ్యి రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడి ఒప్పందాలు చేసుకొని మీటర్లు పెడుతున్నారని నాడు ఆరోపించి, నేడు కూటమి ప్రభుత్వం మాట తప్పి మీటర్ల ఒప్పందాలను కొనసాగిస్తూ ప్రతి కనెక్షన్‌కు స్మార్ట్ మీటర్ పెట్టడం నమ్మకద్రోహమేనన్నారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలందరిపై భారం పెరుగుతుందని, ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాన్నారు. బ్యాలెన్స్ పూర్తి కాగానే అర్థాంతరంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, పేదలకు అంధకారమే మిగులుతుందన్నారు. మరోవైపు ప్రతి మీటర్‌కు అయ్యే వ్యయం సుమారు రు.13 వేలను 96 నెలల పాటు వాయిదాల పద్ధతిలో వినియోగదారుల నుండే వసూలు చేస్తారని చెప్పారు. వ్యవసాయ ఉచిత విద్యుత్తుకు ఎసరపెట్టేందుకే పంపు సెంట్లకు మీటర్లు బిగిస్తున్నారని ఆరోపించారు. ఏ భారం ఉండదని పైకి చెప్తున్నా ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తిదారులకు దోచిపెడుతూ, ప్రజలపై భారాలు వేసేందుకు, ఉచిత విద్యుత్ ను దశలవారీగా తొలగించడానికి ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను వంచించటం తగదన్నారు. స్మార్ట్ మీటర్లపై ఎక్కడికక్కడ ప్రజలు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శులు వి.కొండలరావు, పవన్, సిపిఎం నాయకులు పి.తులసి, కె.రామకృష్ణ, ఎన్.రాజా, పి.రామకృష్ణ, సావిత్రి, స్రవంతి, తాతారావు, సుబ్రహ్మణ్యం, సోమేశ్వరరావు, రాంబాబు, భాస్కర్, సిపిఐ నాయకులు కె.రాంబాబు, శ్రీనివాస్, రమణమ్మ, యడ్ల లక్ష్మి, లావణ్య, అప్పలనాయుడు, బాలకృష్ణ, వెంకట్రావు, నాగేశ్వరావు, పేపర్ మిల్లు రామకృష్ణ, కార్యకర్తలు సిహెచ్.రామకృష్ణ, ఆర్.రామకృష్ణ, రాము, పాపాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవికే ఆపద



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రి ప్రతినిధిపాలకుల నిర్లక్ష్యం ఫలితంగా ఆపద్బాంధవికే ఆపద రానుంది. ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ 108 నిర్వహణ బాధ్యతలు వివిధ కార్పొరేట్ కంపెనీలు చేపట్టడం, ఆయా కంపెనీలు తమ లాభాల కోసం ఉద్యోగులతో వెట్టి చాకిరీ చేయించుకోవటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రభుత్వమే బాధ్యతలు చేపట్టి తమకు భద్రత కల్పించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. గత కొంతకాలం ఒక వైపు పెరుగుతున్న పని ఒత్తిడి, మరోవైపు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీరకలేని విధులతో 108 అంబులెన్స్ సిబ్బంది సతమతం అవుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలుగు రోజులకు ఒకసారి ఆఫ్ ఇవ్వాల్సి ఉంది. సిబ్బంది కొరతతో సెలవులు మంజూరు చేయడం లేదు. కనీసం ఆఫ్‌లు ఇవ్వడం లేదు. విరామం లేకుండా విధులు నిర్వహిస్తుండడంతో మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో 21 వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాల్లో దాదాపుగా 101 మంది వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. మూడు కేటగిరీలుగా తొలి కేటగిరీకి రూ.18 వేల నుంచి రూ.20 వేలు, మరొక కేటగిరీకి రూ.23 వేల నుంచి రూ.25 వేలు, ఇంకొక కేటగిరీకి రూ.28 వేల నుంచి రూ.30 వేల చొప్పున వేతనాలు చెల్లిస్తున్నారు. ఒక మండలంలో వాహనం అందుబాటులోకి లేనట్టయితే మరో మండల వాహనాన్ని పంపుతున్నారు. ప్రతి వాహనానికీ నలుగురు సిబ్బంది ఉన్నారు. ఇద్దరు పైలట్‌లు, మరో ఇద్దరు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్‌లు సేవలందిస్తున్నారు. పగటి వేళల్లో ఇద్దరు, రాత్రి వేళల్లో ఇద్దరు వంతున విధులు నిర్వహిస్తున్నారు. రెండు వాహనాలకు వచ్చేసరికి పది మంది సిబ్బంది ఉండాలి. అంటే నాలుగు రోజులకు ఒకసారి ఆఫ్ ఇచ్చినప్పుడు అదనంగా ఉండే ఇద్దరు సిబ్బంది విధుల్లో ఉంటారు. పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోవటంతో పని ఒత్తిడి పెరుగుతోంది. ప్రస్తుతం రెండు వాహనాలకు 8 మంది సిబ్బందితోనే కాలం వెళ్లబుచ్చుతున్నారు. దానివల్ల ఆఫ్‌లు లేకుండా పోతున్నాయి. సెలవులు ఇవ్వడం లేదు. సిబ్బంది నిత్యం విధుల్లో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. తీరిక లేకుండా సిబ్బంది విధులు నిర్వహించాల్సి వస్తోంది. ప్రతి మండలంలోనూ 108 వాహనాలు అందుబాటులో ఉండాలి. అత్యవసర సమయాల్లో సేవలందించాలి. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజమహేంద్రవరం, అమలాపురం వంటి జిల్లా కేంద్రాల నుంచి ప్రతిరోజు 5 లేక 6 వాహనాలు కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. ఏరియా ఆస్పత్రి నుంచి రిఫర్ చేసే కేసులకు ఆసుపత్రి సొంత వాహనాలు వినియోగించుకోవాలి. సొంత వాహనాలు లేకపోవడంతో 108లో కాకినాడ పంపుతున్నారు. జిల్లాలోని అన్ని పట్టణాల్లోని ఆస్పత్రులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాయి.



## ప్రపంచ మత్స్య దినోత్సవ సందర్భంగా కొండేటికి చిరు సత్కారం

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్స్యశాఖ సొసైటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పలువురు మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదగా ఘనంగా సత్కరించారు. గురువారం ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం పురస్కరించుకొని మత్స్యశాఖ సొసైటీ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మత్స్యకారులకు కలెక్టర్ ప్రశాంతి వివరించారు. ఈ సందర్భంగా కాపవరం ఎస్సీ మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు కొండేటి ధర్మరాజుకు ప్రశంస పత్రం అందజేసి,కలెక్టర్ ప్రశాంతి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి వి కృష్ణారావు, తాసిల్దార్ పీవీ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, పలువురు మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎల్‌సి ఎన్నికల విధులు, బాధ్యతలపై శిక్షణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎఆర్ఓ సహాయ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాల నిర్వహణ, పోలింగ్ విధులపై బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంతి, డిఆర్ఓ టి.సీతారామమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్టాడుతూ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది నిర్వహించే విధులపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల విధానంలో ఇవిఎం యంత్ర పరికరాలతో కాక, బ్యాలెట్ పేపర్ ఉపయోగించి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. ఫారం 16 ద్వారా ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. ఫారం నెంబర్‌లలో మార్పు తప్ప ఒకే విధంగా భర్తీ చేయాలన్నారు.





# ఆదివాసీ పూజారులకు గౌరవ వేతనం చెల్లించాలి

**- ఆదివాసీ జేఏసీ డిమాండ్**

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం,పారా లీగల్ వాలంటీర్,ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం, ఇందుకూరు గ్రామ పంచాయితీ ఐన ఇందుకూరు గ్రామంలో యలగాడ అప్పారావు లేటు సీతయమ్మ దంపతులు ఆధ్వర్యంలో వారి జీడి మామిడి తోటలో కార్తీక మాసం సందర్భంగా ఉసిరి చెట్టు దగ్గర ఆదివాసీ సాంప్రయం,ఆచారం ప్రకారం వన దేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలు ఏర్పాటు చేశారు.నేటి ఆధునిక కాలం లో కూడా ఆదివాసీ సంస్కృతిలో భాగంగా ఆదివాసి సాంప్రదాయాలు కొనసాగుతున్నయన్నారు. కావున ఆదివాసీ పూజారులకు గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, ఆదివాసీ జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరావు,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్,దేవీ పట్నం బీజేపీ మండల అధ్యక్షుడు, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, ఈరేటి నాగేశ్వరావు, టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడిపూడి భాను శంకర్,ఎస్ జగన్,సింబోతుల దుర్గాప్రసాద్,ఎస్.సతీష్,వై.నాగేశ్వరావు,ఎస్.బాలు దొర,కొర్లాపు శ్రీధర్ మొదలైన వారు పాల్గొన్నారు.



# న్యాయవాదులకు రక్షణ కరువైంది

**- తమిళనాడులో న్యాయవాది హత్యఘటన దారుణం ఖండిస్తున్నాం - ఆ ప్రభుత్వం ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించాలి - దోషులను కఠినంగా శిక్షించాలి - ఆందోళన బాట పట్టిన అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తమిళనాడు హెూసూర్ లో విధుల్లో ఉన్న న్యాయవాదిని అతి కిరాతకంగా హత్య చేయడం దారుణమని,ఈ దుశ్చర్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తమిళనాడు ఘటనను నిరసిస్తూ సొసైటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బీర అరుణ్ కుమార్ అధ్యక్షతన రాజమహేంద్రవరం,జిల్లా కోర్టు సమీపంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. న్యాయవాదులంతా తక్షణం తమిళనాడు ఘటనకు పాల్పడిన దుండగులను శిక్షించాలని, కేంద్రం తక్షణం న్యాయవాదులు రక్షణ చట్టం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించాలని, మృతి చెందిన న్యాయవాది కుటుంబాన్ని తక్షణం ఆదుకోవాలని, ఈ ఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. సొసైటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బీర అరుణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో రాను రాను న్యాయవాదులకు రక్షణ కరువైందని, ఇప్పటికైనా కేంద్రం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకు రావాలన్నారు. సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరంతరం న్యాయ పరిరక్షణకు కృషి చేసే న్యాయవాదులకు శోచనీయమన్నారు. దేశంలో న్యాయవాదులంతా రక్షణ చట్టం కోసం ఏకత్రాటి పైకి రావాలన్నారు. ఈ కార్యక్రమం లో సొసైటీ రాష్ట్ర నాయకులు, న్యాయవాదులు కొత్తపల్లి శ్రీనివాస్, కే ఎన్ వి బాబు, ధర్మ, కుంచె రాంబాబు,పి ఎల్ నాగేశ్వరరావు, గున్న సత్యనారాయణ,గుత్తుల కోటేశ్వరరావు,వై గురునాథ్, డి గోవిందరాజు, పీతల ఇమ్మానుయేలు,పి మణికంఠ, సాయి ప్రశాంత్, శ్రీనివాస్, మహేష్, మొగ్గ శ్రీను,రాజ్ కిషోర్, గోసాల దుర్గారావు, వేమగిరి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకే మత్స్యశాఖ కేటాయించాలి

**- అప్పుడే మా సమస్యలకు పరిష్కారం - మత్స్యకార సహకార సంఘాల కన్వీనర్ వెలమ లక్ష్మణరావు వినతి - ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా గోదావరిలో చేప పిల్లల విడుదల - ముఖ్య అతిథులుగా హాజరైన రౌతు, షర్మిలారెడ్డి, అనుశ్రీ, పంతం, నక్కా శ్రీనగేష్**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మత్స్యకారుల సమస్యలు తెలిసిన మత్స్యకార ప్రజాప్రతినిధులకు ఆశాఖను కేటాయిస్తేనే మత్స్యకారుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయని మత్స్యకార సహకార సంఘాల కన్వీనర్ వెలమ లక్ష్మణరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా గోదావరి గట్టున ఉన్న పద్మావతి ఘాట్ లో గురువారం లక్ష్మణరావు,లక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో మత్స్యకార దినోత్సవం ఘనంగా నిర్వహించారు.గోదావరి బెస్తా శాండ్,క్వారీ,బోట్స్ మెన్,ఫీషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ, గోదావరి మాత శాండ్ క్వారీ మహిళా మత్స్య సహకార సంఘం, గోదావరి బెస్తా మహిళా సహకార సంఘం జాంపేట సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి,జనసేన రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ,పంతం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు, సీనియర్ నాయకుడు నక్కా శ్రీనగేష్,మాజీ కార్పొరేటర్ మంచాల బాబ్జి, జనసేన నాయకుడు గురునాధరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు గోదావరి నదిలో చేప పిల్లలను విడిచిపెట్టారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. రౌతు మాట్లాడుతూ మత్స్యసంపదను సంరక్షించడం ద్వారా మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మత్స్యకారుల పక్షపాతి అని, శ్రీకాకుళంలో గంగమ్మ తల్లికి పూజలు చేసిన తర్వాతనే ఆయన కార్యక్రమాల ను మొదలుపెట్టారని గుర్తు చేశారు.మేడపాటి షర్మిలా రెడ్డి,పంతం కొండలరావు,నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ జలపుష్పాలుగా పిలువబడే చేపలతోనే మనిషి మనుగడ ముడిపడి ఉందని, మత్స్య సంపద ను కాపాడుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి షర్మిళమ్మను ముఖ్యమంత్రి చేస్తాం: టీకే విశ్వేశ్వరరెడ్డి


**- క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, వైయస్ కుమార్తె షర్మిళమ్మను ముఖ్యమంత్రి చేస్తామని కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు టికె విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం కోరుకొండ హరేరామ నగర్ లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిళమ్మ ఆంధ్రప్రదేశ్లో పిసిసి పగ్గాలు చేపట్టిన నాటినుండి ప్రతి సమస్యపై ఎదురీది ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఇటీవల వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో సుమారు 4,320 మంది ఉద్యోగులను తొలగిస్తానంటే, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎదురీది వారికి న్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో ఏ సమస్య వచ్చిన షర్మిళమ్మ ముందుగా స్పందించి, ప్రజల పక్షాన పోరాడుతున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం,వైసిపి పార్టీ వృక్షం కొమ్మలు ఒక్కొక్కటిగా విచ్ఛిన్నం చేస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి ప్రజల విశ్వాసం కోల్పోయారని త్వరలో జైలుకి పోవడం ఖాయమన్నారు. చంద్రబాబు మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని దానికి నిదర్శనం, ఎన్నికల ముందు వాలంటరీలకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి, రెండు లక్షల 50 వేల మంది వాలంటరీల బ్రతుకులను దుర్భరం చేశారన్నారు. రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని కాంగ్రెస్ పార్టీలోకి ఎవరు వస్తానన్న, ఎదురెల్లి పార్టీలో హక్కున చేర్చుకుంటామన్నారు. వైయస్ షర్మిళతోటే ఇందిరమ్మరాజ్యం సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్టిన్ లూథర్, డాక్టర్ వైఎ వడియార్, మోర్త శారద, డాక్టర్ వడియార్ శ్రీనివాస్, గరగ శ్రీధర్, దోసపాటి సత్య ప్రసాద్, ముప్పిడిశెట్టి శ్రీను, నల్ల వీర్రాజు, కొరా చిన్ని, రంగా శ్రీను పాల్గొన్నారు.

## చెముడులంక గ్రామ ఎస్సీ ప్రజలకు రాజకీయ సమానత్వం కల్పించండి

**- సర్పంచ్,ఎం.పీ.టీ.సీ రిజర్వేషన్లు కల్పించాలని వినతిపత్రం**





**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, చెముడులంక గ్రామ ఎస్సీ కులానికి చెందిన ప్రజలు సంతకదారులతో, ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆలమూరు ఎంపీడీవో, ఎమ్మార్వో అధికారి వారికి బి.ఎస్.పి కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మా చెముడులంక పంచాయతీ చెప్పేల్ల గ్రామం నుంచి ప్రత్యేక పంచాయతీగా 10/05/1995 న ఏర్పాటు చేయటం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు 30 సంవత్సరాలు అవుతున్నది. ఈ కాలం పరిధిలో ఇతర సామాజిక వర్గాలు సర్పంచులు, ఎంపీటీసీలుగాను చేశారు. మా గ్రామ మొత్తానికి ఓటర్ల శాతం 3800 పైబడి ఉన్నాయి ఇందులో ఎస్సీల ఓటర్లు శాతం 400 ఓట్లు ఉన్నాయి. గ్రామానికి మొత్తం 12 వార్డులు గాను ఎస్సీలకు ఒక వార్డు రిజర్వేషన్ ఉన్నాయి. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎస్సీలకు సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్లు వర్తించలేదు. రాజకీయ సమానత్వం వల్లే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయి. రాజకీయ సమానత్వంలో మా ఎస్సీలు వెనుకబడి ఉన్నారు. చెముడులంక ఎస్సీ ప్రజలకు రాజకీయంలో గుర్తింపు అనేది లేదు. మా ఎస్సీ కాలనీ అభివృద్ధి కొరకు, మరియు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కు రాజకీయ సమానత్వం కొరకు, చెముడులంక ఎస్సీ ప్రజలకు రాజకీయ గుర్తింపు లభించాలని తెలియజేశారు. కావున దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మాకు ఈ వచ్చే స్థానిక ఎలక్షన్లలో సర్పంచ్, ఎంపీటీసీ ఎస్సీ రిజర్వేషన్ మరియు జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీలకు రెండు వార్డులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్ద రాజు, గుర్రపు శ్రీను ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీటర్ రీడర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా విద్యుత్ రంగంలో మీటర్ రీడర్లు ఉపాధి కోల్పోనున్నారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ విధానం త్వరలోనే పూర్తిస్థాయిలోనే అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో ఇకపై విద్యుత్ వినియోగించాలంటే ముందుగా డబ్బు చెల్లించాలి. సెల్‌ఫోన్‌కు రీఛార్జ్‌లా విద్యుత్‌కు ఇక నుంచి రీఛార్జ్ చేయించుకోవాల్సిందే. డిసెంబరు నుంచే స్మార్ట్‌మీటర్లు దశల వారీగా ఏర్పాటు చేయనున్నారు. నూతన విధానంతో వినియోగదారుల్లోనూ ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇంధన శాఖ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. వివిధ కంపెనీలతో అగ్రిమెంట్ కూడా కుదుర్చుకుంది. ఈ విధానంలో ఇళ్లలో ప్రస్తుతం ఉన్న విద్యుత్ మీటర్ల స్థానంలో స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తారు. సెల్‌ఫోన్‌లో సిమ్ కార్డు మాదిరిగా దీనికి కూడా ఒక కార్డు ఇస్తారు. దానికి ముందుగానే డబ్బులు చెల్లించి ఛార్జ్ చేసుకుంటేనే విద్యుత్ వినియోగించుకునే అవకాశం ఉంటుంది. వ్యవసాయేతర విద్యుత్ కనెక్షన్లు అన్నింటికీ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే విధంగా ఏపీఈఆర్‌సీకి ప్రతిపాదనలు పంపించారు.సామాన్యులకు అవస్థలే స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే సామాన్యులకు అవస్థలు తప్పవు. కార్డులో రీఛార్జి చేసుకున్న మొత్తం వినియోగిస్తే విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. అదే సమయంలో ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 16 లక్షల పైచిలుకు కనెక్షన్లు ఉన్నాయి. వాటిన్నింటికీ రెండు దశలలో స్మార్టు మీటర్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించారు. దీంతో మీటరు రీడింగ్ తీసే రీడర్లు సుమారు 1200 మంది ఉపాధి ప్రశ్నార్ధకంగా మారనుంది. వచ్చే ఏడాది నుంచి మీటరు రీడర్ల అవసరం ఉండదు. ఇప్పటివరకు నిర్ధేశిత సమయంలో బిల్లులు జారీ చేసి అటు ప్రభుత్వానికి ఇటు వినియోగదారులకు వారధిగా పని చేశారు. విద్యుత్ శాఖ లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో బిల్లులు అందజేస్తున్నారు. అటువంటి విశేష సేవలు అందించిన వారికి ఇచ్చే కమీషన్ కూడా విద్యుత్ శాఖ ఆదా పేరుతో రంగం సిద్ధం చేసింది. ప్రభుత్వ శాఖల్లో రూ.కోట్లలో బకాయిలు నిలిచిపోయాయి. ఆ బిల్లుల వస్తువుల కోసం ప్రతి సంవత్సరం ఆర్థిక సంఘం నిధుల నుంచి చెల్లింపులు జరుగుతున్నాయి. గ్రామాల అభివద్ధికి కేటాయించిన నిధులు విద్యుత్ బిల్లులకు బదిలీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నూతన విధానం, ప్రభుత్వ శాఖల సంగతి ఎలా ఉన్నా విద్యుత్ వినియోగదారులందరికీ శరాఘాతంల మారనుందని స్పష్టమవుతోంది. మీటర్ భారం వినియోగదారులపైనే.. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ద్వారా సామాన్యుల నుంచి డిపాజిట్ వసూలు చేయనున్నారు. అధికారుల అంచనాల ప్రకారం మీటరు ఖరీదు సుమారు రూ.7500 ఉంటుంది. ఆ మొత్తాన్ని విద్యుత్ శాఖ తొలుత భరిస్తుందని చెప్పినా చివరకు వినియోగ దారులపైనే భారం వేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే వినియోగదారుల రెండు నెలల అడ్వాన్స్‌ను డిపాజిట్ల రూపంలో విద్యుత్ శాఖ వద్ద ఉంచుకున్నారు. తిరిగి కనీసం నెలకు సరిపడా ముందుగా చెల్లించి ఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. అదనంగా మరోసారి డిపాజిట్ చెల్లించే ప్రమాదమూ పొంచి ఉంది. ఈ విధంగా స్మార్టుమీటర్లు విద్యుత్ శాఖకు ఆదాయాన్ని తీసుకురానున్నాయి. వినియోగదారులకు స్మార్ట్ మీటర్లతో అనేక ఉపయోగాలు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న విధానంతో బిల్లులు ఎక్కువ చెల్లించడం, మీటర్లు జంప్ అవడం తదితర కారణాల వల్ల అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయి. అదే స్మార్ట్ మీటర్ అయితే అలాంటి పరిస్థితి ఉండదు. విద్యుత్‌ను ఆదా కూడా చేయవచ్చు అంటూ నూతన విధానాన్ని సమర్థిస్తున్నారు.



సినీ వాయిస్ CINEMA

# ఘాటైన సొగసులతో పూనమ్ స్టిల్స్



పూనమ్ బాజ్వా ఎప్పటికప్పుడు తన గ్లామర్‌తో సోషల్ మీడియాను హీటెక్కిస్తునే ఉంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన గ్లామర్ ఫోటోలు నెటిజన్లను ఉర్రూతలూగిస్తున్నాయి. గోవా వెకేషన్‌లో 'గో డైరెస్' ట్యాగ్‌తో ఆమె షేర్ చేసిన ఈ ఫోటోల్లో తెల్లని జాకెట్, రేట్ టాప్, షార్ట్‌తో సింపుల్‌గా స్టన్నింగ్ లుక్‌లో మెరిసిపోయింది. పూలు అలంకరించిన ఆమె కర్లీ హెయిర్, కూలింగ్ గ్లాసెస్‌తో ఏదో ప్రత్యేకమైన లుక్‌లో ఉంది. పూనమ్ బాజ్వా తన కెరీర్‌ను మోడల్‌గా ప్రారంభించి, తన అందం, అభినయంతో చాలా తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో గుర్తింపు పొందింది. 2005లో 'మొదటి సినిమా' ద్వారా తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టింది. ఆ తర్వాత నాగార్జునతో కలిసి నటించిన 'బాస్' సినిమా ఆమెకు మరింత గుర్తింపు తెచ్చింది. తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో వరుస అవకాశాలు అందుకున్న పూనమ్, ఎక్కువగా రోమాంటిక్, ఫ్యామిలీ జానర్ చిత్రాలలో నటించి ప్రేక్షకులను మెప్పించింది. పూనమ్ కు నటిగా కంటే ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను తెచ్చిపెట్టింది తన గ్లామర్. 'పరుగు' సినిమాలోని హీరోయిన్ సిస్టర్ పాత్రలో కనిపించి ప్రేక్షకుల నుంచి మంచి పేరును పొందింది. కానీ, బిగ్ సక్సెస్ లు లేకపోవడం వల్ల ఆమె కథానాయకిగా కొనసాగడానికి సాధ్యం కాలేదు. అయినా సరే, తన ప్రత్యేక నటన, అందంతో టాలీవుడ్, కోలీవుడ్, కన్నడ పరిశ్రమల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందింది. పూనమ్ బాజ్వా అందంతోనే ప్రతీసారి కొత్తగా కనిపిస్తోంది. ఆమెలోని నేచురల్ బ్యూటీకి ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది. 40 ఏళ్లకు దగ్గరవుతున్నా, ఆమె ఫిట్నెస్, గ్లామర్‌తో నేటి యంగ్ హీరోయిన్లకు పోటీగా నిలుస్తోంది. తన నవ్వుతోనే ప్రేక్షకులను కట్టిపడేస్తున్న పూనమ్, ప్రస్తుతం సోషల్ మీడియా ఫోటోషూట్ల ద్వారా మరోసారి తన అందాన్ని చూపిస్తోంది. సినిమాల్లో పెద్దగా అవకాశాలు లేకున్నా, తన గ్లామర్, ఫోటోషూట్ల ద్వారా ప్రేక్షకులకు చేరువ అవుతూ పూనమ్ బాజ్వా తన ప్రత్యేకతను కొనసాగిస్తోంది.



## 2025 ఫిబ్రవరి 21న
# కుబేర విడుదల ?

శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న పాన్ ఇండియా సినిమా కుబేర విడుదల తేదీపై ఇప్పుడు ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. అసలైతే ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్‌లోనే విడుదల చేయాలని అనుకున్నారు. కానీ వివిధ కారణాల వలన వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ సినిమా కాంబినేషన్ పైనే మంచి బజ్ ఉంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్నా వంటి భారీ తారాగణం ఉన్నారు. బిచ్చగాడి పాత్రలో ధనుష్, కోటీశ్వరుడిగా జిమ్ సర్భా నటిస్తున్న ఈ చిత్రం గ్లింప్స్ వీడియో ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ అందుకుంది. నార్త్, సౌత్ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా చిత్రాన్ని రూపొందించినట్లు గ్లింప్స్ చూస్తే స్పష్టమవుతోంది. దేవి శ్రీ ప్రసాద్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఇక లేటెస్ట్ టాక్ ప్రకారం ఈ భారీ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ డేట్‌పై అధికారిక ప్రకటన రానుంది. అయితే ఫిబ్రవరి నెల అనేది సినిమాలకు అంత మంచి టైమ్ కాదని భావిస్తారు.

## డ్యాన్సుల్లో శ్రీలీలను కొట్టేస్తుంది.. క్రికెటర్ భార్య టాలీవుడ్‌లో?



అన్నం ఉడికిందో లేదో చెప్పేందుకు ఒక్క మెతుకు చాలు. అలాగే డ్యాన్సుల్లో ప్రతిభ ఉందో లేదో చెప్పేందుకు ఈ బ్యూటీ డ్యాన్సింగ్ వీడియో ఒకటి చూస్తే చాలు. ఆ బాడీలో టింజ్.. నరాల్లో వేడి.. స్ప్రింగు లాంటి బాడీ లాంగ్వేజ్.. స్పీడ్ వగైరా అర్థమైపోతాయి. నటి కం మోడల్ ధనశ్రీ వర్మ గురించే ఇదంతా. ఈ బ్యూటీ రియాలిటీ షోలు, డ్యాన్స్ షోలలో తనదైన ప్రతిభతో దుమ్ము రేపింది. ఇంతకు ముందే టీమిండియా యువక్రికెటర్ చాహల్‌ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. అయితే పెళ్లికి ముందు నటిగా, మోడల్‌గా ధనశ్రీ సుపరిచితురాలు. అంతకుమించి మంచి డ్యాన్సింగ్ ట్యాలెంట్ ఉన్న బ్యూటీగాను మెప్పు పొందింది. ఇప్పుడు ధనశ్రీ టాలీవుడ్ లో రంగ ప్రవేశం చేస్తోందని గుసగుస వినిపిస్తోంది. త్వరలో ప్రారంభం కానున్న ఓ భారీ చిత్రంలో ధనశ్రీ నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం ఈ వార్త ఫిలింనగర్ సర్కిల్స్ లో వైరల్ గా మారుతోంది. అందానికి అందం ప్రతిభ ఉన్న ధనశ్రీ డ్యాన్సులు చూస్తే మతిపోకుండా ఉండదు. డ్యాన్సుల్లో సాయిపల్లవి, శ్రీలీలతో పోటీపడే సత్తా ఈ అమ్మడికి ఉందని అంగీకరించాలి. అంతగా ఇన్‌స్టాలో ధనశ్రీ పోస్ట్ చేసిన డ్యాన్సింగ్ వీడియోలు ఆకట్టుకుంటున్నాయి. స్టూడియోలో కొలీగ్స్‌కి చెమటలు పట్టించే రేంజులో స్టెప్పులేస్తోంది ఈ బ్యూటీ. పలు వాణిజ్య ప్రకటనల్లోను తన డ్యాన్సింగ్ ట్యాలెంట్‌తో అదరగొట్టిన వీడియోలు ఇన్ స్టాలో ఉన్నాయి. ఆదిత్యా రాయ్‌కపూర్‌తో కలిసి బాబుకి బేబి పాటలోను ధనశ్రీ అద్భుత నృత్యంతో అలరించింది.

## స్కూల్ ఇన్నోవేషన్ మారతాన్ కార్యక్రమానికి రూపకల్పన
### - డి. ఈ. ఒ.డాక్టర్ షేఖ్ సలీం భాషా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించడానికి స్కూల్ ఇన్నోవేషన్ మారతాన్ కార్యక్రమం రూపకల్పన చేయబడిందని జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం భాష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో స్కూల్ ఇన్నోవేషన్ మారతాన్ కార్యక్రమం ప్రారంభమైంద న్నారు. ఈ కార్యక్రమం 6వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులకు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిగణనలోకి తీసుకుని వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి మరియు అభివృద్ధి చేయ డానికి ఒక అద్భుతమైన వేదికను అందిస్తోందని డీఈవో తెలిపారు ప్రతి పాఠ శాలలో కనీసం 30 మంది విద్యార్థులతో 2 లేదా 3 మంది సభ్యులు ఉండే బృందాలను ఏర్పాటు చేయాలన్నారు ఇప్పటికే స్కూల్ స్థాయిలో బృందాలు ఏర్పాటు చేయడం దాదాపుగా పూర్తిగా వచ్చిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్ ను ఉపయోగించి స్కూల్ ఇన్నోవేషన్ మారతాన్ పోర్టల్‌లో లాగిన్ అవ్వా లన్నారు. ప్రతి బృందం ప్రీ సర్వే పూర్తి చేయాలని. అందుబాటులో ఉన్న కోర్సును పూర్తిగా పూర్తి చేయడం కీలక మన్నారు. థీమ్ ఆధారంగా ప్రాజెక్టు రూపకల్పన చేయాలని కోర్స్ పూర్తి చేసిన అనంతరం, అందు బాటులో ఉన్న థీమ్‌ల నుండి ఒకటిని ఎంచుకుని దానిపై ప్రాజెక్టులు రూపొందిం చాలన్నారు. బృందం వారు రూపొందించిన ప్రాజెక్టును పోర్టల్‌లో అప్లోడ్ చేయాల న్నారు.అప్లోడ్ చేసిన ప్రాజెక్టును సంబంధిత ఉపాధ్యాయుడు ఆమోదించాలన్నారు. చివరిగా విద్యార్థిని విద్యార్థులు పోస్ట్ సర్వే పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశా రు.ఈ మొత్తం ప్రక్రియ నవంబర్ 30, 2024 నాటికి పూర్తి కావాల న్నారు ఈ కార్యక్రమం విద్యార్థులలో సైంటిఫిక్ ఆలోచనలు అభివృద్ధి చేయడానికి సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సహించడానికి, సామాజిక సమస్యలపై వాస్తవిక పరిష్కారాలను అందించడానికి ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి బృందం సైంటిఫిక్ ఐడియాను సకాలంలో పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని పాఠశాలల వద్ద కన్సెంట్ టీచర్‌లు విద్యా ర్థులకు నిరంతరం మార్గనిర్దేశత్వం ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థుల ఆలోచనా శక్తి మరియు పరిష్కార దృష్టి మరింత పెరగనున్నదన్నారు. ఇన్నోవేషన్ మారతాన్ ద్వారా ప్రదర్శించిన ప్రతిభావంతుల ప్రాజెక్టులు భవిష్యత్ భారత సృష్టికి మేల్కొలు పును కలిగిస్తాయని. సంబంధిత స్కూల్ టీచర్‌లు మరియు విద్యార్థులు సమ యానికి తమ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో తగిన కృషి చేయాలని డిఇఓ సలీం భాష ఆ ప్రకటనలో తెలిపారు.

## కులాల కుంపటికి కారకులారా.. కుల నాయకుల్లారా..
# ప్రజా ఆగ్రహంలో కొట్టుకుపోకముందే మేల్కొనండి



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడలో జరిగిన ఒక సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ డాక్టర్ జ్ఞాన సుందరి మాట్లాడుతూ వర్గీకరణ అనే అంశం నన్ను కలవరానికి గురి చేస్తోందని,అన్న దమ్ముల మధ్య కుమ్ములాట పెట్టిన రాజకీయాలను కుల నాయకులు భుజాన వేసుకుని కులాలను చిన్నా భిన్నం చేస్తున్నారని ఆవేదన చెందారు,కుల నాయకులుగా అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడండి,కులాల మధ్య సిచ్చుతో మీ స్వలాభం కోసం ధనాన్ని కూడగట్టుకోకండి,చేతనైతే గ్రామాలను దత్తత తీసుకుని తన తమ జాతులలో చిన్నారులకు అక్షరాల వైపుగా మార్గాన్ని చూపించి వారి ఉన్నతికి పునాదులు వేయండి,అనవసర రాద్ధాంతంతో అన్న దమ్ములుగా ఉన్న వ్యక్తులను చీకటి కారణ్యం వైపు నెట్టకండి,రాజ్యాంగ ఫలాల సాధన కోసం వెనుక పడిన జాతులైన అలాగే వివక్షతకు గురి అయిన వారి శ్రేయస్సు కోసం పోరాటాలు చెయ్యండి,తద్వారా అందరికీ మంచి జరుగుతుంది,అంతే గాని మీ స్వలాభాల కోసం జాతిని తాకట్టు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని,రాజ్యాంగ వారసులుగా మీరు ఎదగాలి అనే గొప్ప సంకల్పంతో చేసిన త్యాలను గ్రహించి,ఆ నాడు అంటరాని తనాన్ని రూపు మాపతానికి సర్వస్వం అర్పించిన మహానుభావుడు ది గ్రేట్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయల కోసం అభ్యున్నతి కోసం పని చేయండనీ,కులాల కుమ్ములాటలు వలన ప్రయోజనం ఎవరికి నీకా?నాకా? అగ్రవర్ణాలు అని చెప్పుకునే ఆదిపత్యపు కులాలు మనలను అణచివేసి రాజ్యాధికారాన్ని వారు అనుభవించేందుకు చేస్తున్న కుట్రలకు కులాలను తాకట్టు పెట్టి నాయకులుగా చెప్పుకునే మీరే జాతి ద్రోహులు మేక వన్నె పులులు మీరు,ఈ మధ్య కొందరు కుహు నా మేధావులు అంటున్న మాట అసలు రిజర్వేషన్ తీసెయ్యాలి అని దానికి ఒకటే చెపుతున్నాను,మీరు చెప్పినట్లు రిజర్వేషన్ వద్దు,ప్రతి దానిలో సమాన వాటా ఇవ్వండి,వివక్ష లేకుండా మాతో కలిసి చట్ట సభలలో శాసనాలు చెయ్యండి,గుడికి రానివ్వరు, బడికి రానివ్వరు,సహా బంతి భోజనాలలో వివక్షా,ఉన్నత పదవుల్లో వివక్షా,రాజకీయాల్లో వివక్షా ఇలా ప్రతి శాఖలో వివక్షా తోనే తరాలు మారుతున్నాయి, ఇక్కెప్పుడు సాధిస్తారు రాజకీయం చేసే నాయకులు,రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలలో ప్రజలచేత ఎన్నుకోబడిన బడుగు బహీన వర్గాల నాయకుల్లారా ఒక్కటి గుర్తు పెట్టుకోండని హెచ్చరించారు. ప్రజా ఆగ్రహం మొదలై ఉప్పెనగా ఉవ్వెత్తున వెగసి పడక ముందే అగ్ని జ్వాలలు రేపకుండా జాతి అభ్యున్నతికి గ్రామాలను దత్తత తీసుకొని పిల్లలను చదువుకునేందుకు ప్రోత్సహించండి,అని వారి ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై త్వరలో లక్షల సంఖ్యలో ప్రజలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఉంద్రాజవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆన్ లైన్ నేరగాళ్లు చేసే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తత వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఉంద్రాజవరం సబ్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస రావు గురువారం వెలుగు కార్యాలయ భవనంలో పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. వెబ్ హ్యాకింగ్ నిర్వహించే హ్యాకర్స్ పట్ల, పోర్నోగ్రఫీ, సైబర్ టాకింగ్, వైరస్ అటాక్స్ వంటి వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆన్ లైన్ ఉద్యోగాలు, చీటింగ్, థర్డ్ పార్టీ కాల్స్, ఓఎల్ఎక్స్ నేరాలు, ఏపీకే మోసాలు, టాస్క్ బేస్డ్ మోసాలు, ఫేక్ ఎస్ఎంఎస్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, ఏ చిన్న అనుమానం కలిగినా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి కాల్ చేసి, పోలీస్ సహాయం పొందాలన్నారు. కొద్దిమంది సైబర్ నేరగాళ్లు స్కూల్ అడ్మిషన్లు, ఉద్యోగాలు అంటూ కాల్ చేస్తారని, ఆన్ లైన్ అరెస్టులంటు భయ పెడతారని, ఇన్ కం టాక్స్, కస్టమ్స్, సిఐడి, అంటూ ఫోన్ చేస్తారని, అటువంటివి వచ్చినప్పుడు వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ కి, లేదా స్థానిక పోలీసును సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా అరెస్టులు ఆన్ లైన్ లో జరిగే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ ఎం రత్నకుమారి, ఏజీఎం ఎం ధర్మేంద్ర, ఉంద్రాజవరం ఏపీఎం. టీ బాలకోటయ్య, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉంద్రాజవరం మేనేజర్ యన్ హర గోవింద్, ఏఎస్ఐ కె రామకృష్ణ, మండల వి వో ఏ లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయమంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి
### జిల్లా బి.జె.పి.అధ్యక్షులు యాళ్ల దొరబాబు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తండ్రి సూర్యనారాయణ రాజు (91సం.లు) గత కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతూ గురువారం రాత్రి సుమారు 7 గం.ల సమయంలో హైదరాబాద్ హాస్పిటల్ నందు శివైక్యం (స్వర్గస్తులు) చెందారు. వారి మరణానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు.

## సెహ్వాగ్ కొడుకు డబుల్ సెంచరీ!

టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యవీర్ సెహ్వాగ్ విధంసకర బ్యాటింగ్‌తో దుమ్మురేపాడు. తండ్రి తరహాలోనే దూకుడైన ఆటతో డబుల్ సెంచరీ సాధించాడు. ప్రతీష్టాత్మక అండర్-19 క్రికెట్ టోర్నీ కూచ్ బెహార్ ట్రోఫీలో ఢిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్యవీర్ సెహ్వాగ్.. మేఘాలయతో జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఫీట్ అందుకున్నాడు. తండ్రి వీరేంద్ర సెహ్వాగ్ ఆటను గుర్తు చేసేలా 229 బంతుల్లోనే 34 ఫోర్లు, 2 సిక్సర్లతో 200 పరుగులు చేశాడు. షిల్లాంగ్ మైదానం వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన మేఘాలయ తొలి ఇన్నింగ్స్‌లో 260 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ.. ఆర్యవీర్ విధ్వంసకర ద్విశతకంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లకు 468 పరుగులు చేసింది. ప్రస్తుతం ఢిల్లీ 208 పరుగుల ఆధిక్యంలో ఉంది. మరో ఓపెనర్ అర్ణవ్ ఎస్ బుగ్గాతో కలిసి ఆర్యవీర్ తొలి వికెట్‌కు 180 పరుగులు జోడించాడు. ఆర్యవీర్(200 బ్యాటింగ్)తో పాటు ధన్యా నక్రా(98 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఈ ఏడాది అక్టోబర్‌లోనే ఆర్యవీర్.. వీనూ మన్కడ్ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. మణిపూర్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్యవీర్ 49 పరుగులతో ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. తన బాటలోనే నడవాలని ఆర్యవీర్‌ను ఎప్పుడూ ఒత్తిడి చేయలేదని సెహ్వాగ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. తనకిష్టమైన రంగం ఎంచుకునేలా ప్రోత్సహించానని తెలిపాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarivedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com